
బస్సు ప్రమాదంపై
రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక


హౌసింగ్, రెవెన్యూ
సంస్కరణలపై చర్చించాం

సంపుటి : 03 సంచిక : 252 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 25-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మా జోలికొస్తే ఊరుకోం: అమెరికాకు పుతిన్ తీవ్ర హెచ్చరిక

రష్యా ఆయిల్ కంపెనీలపై
అమెరికా కొత్త ఆంక్షలు

ఆర్థికంగా పెద్ద ప్రభావం
ఉండదన్న పుతిన్

ఇది స్నేహపూర్వక చర్య కాదంటూ వ్యాఖ్య



2లో

## ఇజ్రాయెల్‌ను మేమే రక్షించుకుంటాం.. అమెరికాపై ఆధారపడం

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు
సంచలన వ్యాఖ్యలు చేశారు.

తమ దేశం(ఇజ్రాయెల్) అమెరికా రక్షిత ప్రాంతం
కాదని, ఎలాంటి ముప్పు ఎదురైనా ఇజ్రాయెల్
స్వయంగా ఎదుర్కుంటుందని
ఆయన స్పష్టంగా తెలిపారు.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశం(ఇజ్రాయెల్) అమెరికా రక్షిత ప్రాంతం కాదని, మిగతా 2లో

## ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి



- కర్నూలు ప్రమాదం... ట్రావెల్స్ సంస్థలపై రామచందర్ రావు సీరియస్
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని రామచందర్ రావు కోరారు.
- కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు స్పందించారు.
- హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని మిగతా 2లో

### మొత్తం 19 మంది చనిపోయారు...

## బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నాం

**కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం.. 19 మంది మృతి**

దుర్ఘటనపై 16 బృందాలతో
లోతైన దర్యాప్తునకు ఆదేశం

ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు
రూ.5 లక్షల పరిహారం

డీఎన్ఏ పరీక్షల ద్వారా
మృతదేహాల గుర్తింపు ప్రక్రియ

కర్నూలు జిల్లాలో
చోటుచేసుకున్న ఘోర బస్సు
ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది.



కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 19 మంది మిగతా 2లో

## ఘోర ప్రమాదం తీవ్రంగా కలచివేస్తోంది

**వ్యవస్థీకృతంగా నకిలీ మద్యం మాఫియా**

లిక్కర్ షాపులు, ఇల్లీగల్ పర్మిట్
రూమ్‌లు, బెల్ట్ షాపులు
నడిపేది బాబు మనుషులే

నకిలీ మద్యం రాకెట్‌ను
సాక్ష్యాధారాలతో ఎండగడుతూ
నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం
వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఘటన ఎంతో కలిచి వేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించిన ఆయన.. వాళ్లకు ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని, మిగతా 2లో

## ఆ సంఘటన తలుచుకుంటే ఇప్పటికీ కన్నీళ్లొస్తాయి



- భార్య కన్నా మామగారినే ఎక్కువ ప్రేమించానన్న జేపీ
- ఉద్యోగంలో చేరిన కొత్తలో జరిగిన సంఘటనను గుర్తుచేసుకున్న వైనం
- ఓ పేదరాలి కన్నీళ్లే తనను ఎంతగానో కదిలించాయని వెల్లడి

లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ మిగతా 2లో

### కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై

## తెలంగాణ సీఎం ఆరా

**బస్సు ప్రమాదం.. తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన బస్సులో 19 మృతదేహాలను వెలికితీశారు.**

**ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి.**

**ఈ ఘటన నుంచి 21 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు.**

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమురి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా.. గాయపడిన క్షతగాత్రులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇక, కర్నూలు ప్రమాదంలో బైకర్ సహా 20 మంది ప్రయాణీకులు మృతి చెందిన విషయం తెలిసిందే.

వీరితో తెలంగాణకు సంబంధించిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నుంచి పలువురు ప్రయాణికులు బెంగళూరుకు వెళ్లారు.

సూరారంలో ఇద్దరు, జేఎన్‌టీయూ వద్ద ముగ్గురు ప్రయాణికులు బస్సు ఎక్కారు.

సూరారం వద్ద ఎక్కిన గుణసాయి కిటికీలోంచి దూకి సురక్షితంగా బయటపడగా.. మరో వ్యక్తి ప్రశాంత్ ఫోన్ సిచ్చాఫ్ వస్తోంది.

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

తక్షణమే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమురి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా.. గాయపడిన క్షతగాత్రులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక, కర్నూలు ప్రమాదంలో బైకర్ సహా 20 మంది ప్రయాణీకులు మృతి చెందిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన బస్సులో 19 మృతదేహాలను వెలికితీశారు. మిగతా 2లో

### ప్రజలు కోరుకుంటే

## కొత్త పార్టీ పెడతా

25 నుంచి 'జాగృతి జనం బాట' యాత్రకు శ్రీకారం
కర్నూల్ బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది
నాలుగు నెలల పాటు 33 జిల్లాల్లో పర్యటించనున్నట్లు వెల్లడి
గ్రూప్-1 నియామకాలపై సుప్రీంకోర్టుకు లేఖ
వీవోఏల వేతనాలు రూ.26 వేలకు పెంచాలని డిమాండ్
వారి కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా సిద్ధమన్న కవిత



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఆకాంక్షిస్తే, వారి కోరిక మేరకు తాను తప్పకుండా రాజకీయ పార్టీని స్థాపిస్తానని స్పష్టం చేశారు. మిగతా 2లో

## నేను ఆధారాలు లేకుండా ఏనాడు మాట్లాడలేదు



- తాను ఆధారాలు లేకుండా ఏనాడు మాట్లాడలేదని.. తనపై వ్యక్తిగత దాడికి పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు.
- "11.04.25న మీడియా సమావేశంలో గోశాలలో గోవులు అధికంగా మరణిస్తున్నాయని నేను మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నా" అని భూమన స్పష్టం చేశారు. మిగతా 2లో

### మీ ప్రాజెక్ట్ కాదు..

## మన ప్రాజెక్ట్

**ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది**

**పెట్టుబడిదారులకు మూడు ప్రధాన కారణాలు వివరించిన మంత్రి**

ప్రాజెక్టులు మీవి కావు.. మనవి అంటూ పెట్టుబడిదారులకు భరోసా

గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి

ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్

నవంబర్‌లో విశాఖలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్.. హాజరు కావాలని ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ), సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు.

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు

"మొదటిది, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం ఉంది.



2లో

"గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారి కార్యాలయానికి వెళ్లి ఏపీని ఎందుకు ఎంచుకోవాలో వివరించాను.

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని మిగతా 2లో

### జగన్ సంబంధం లేని విషయాల్లో

## క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు



- జగన్ ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై సోమిరెడ్డి ఘాటు విమర్శలు
- గూగుల్ తెచ్చానని క్రెడిట్ కొట్టేస్తున్నారని ఆరోపణ
- నకిలీ మద్యం వ్యవహారంలో జగన్‌దే కీలక పాత్ర అని ఆరోపణ
- మద్యం బాటిళ్ల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలని సవాల్
- రుషికొండ ప్యాలెస్ కట్టుకుని భోగాపురంపై మాట్లాడతారా అని ప్రశ్న మిగతా 2లో

## మా జోలికొస్తే ఊరుకోం: అమెరికాకు పుతిన్ తీవ్ర హెచ్చరిక

తమపై అమెరికా విధించిన కొత్త ఆంక్షలను ఒకవైపు తేలిగ్గా తీసుకుంటూనే, మరోవైపు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. ఆంక్షల వల్ల తమ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదని స్పష్టం చేసిన ఆయన, ఒకవేళ తమపై క్షిపణులతో దాడి చేసే సాహసం చేస్తే మాత్రం ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని అమెరికాను హెచ్చరించారు.రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలు– రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా బుధవారం ఆంక్షలు విధించింది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత రష్యాపై ఆంక్షలు విధించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో గురువారం పుతిన్ మీడియాతో మాట్లాడారు. “ఈ ఆంక్షలు కచ్చితంగా తీవ్రమైనవే. వాటి వల్ల కొన్ని పరిణామాలు ఉంటాయి. కానీ, మా ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితం చేయలేవు” అని ఆయన అన్నారు. ఇది ఒక స్నేహపూర్వక చర్య కాదని, ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్న రష్యా–అమెరికా సంబంధాలను ఇది దెబ్బతీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తన పదవీకాలం ప్రారంభంలో రష్యాతో సత్సంబంధాలు నెరపాలని ట్రంప్ ప్రయత్నించారు. అయితే, కాల్పుల విరమణకు పుతిన్ అంగీకరించకపోవడంతో ట్రంప్ అసహనానికి గురయ్యారు. పుతిన్‌తో బుడాపెస్ట్‌లో జరగాల్సిన శిఖరాగ్ర సమావేశం కూడా రద్దు కావడంతో ఆయన సహనం కోల్పోయి తాజా ఆంక్షలకు ఆదేశించారు.అయితే, ఆంక్షలు విధించినప్పటికీ చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని పుతిన్ సంకేతాలిచ్చారు. “వివాదాలు, ఘర్షణల కంటే చర్చలే మేలు. మేం ఎప్పుడూ చర్చల కొనసాగింపునే కోరుకుంటాం” అని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, ఉక్రెయిన్ కోరుతున్నట్లు అమెరికా టోమాహాక్ క్షిపణులతో తమపై దాడి చేస్తే మాత్రం తమ ప్రతిస్పందన చాలా బలంగా, తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## ఇజ్రాయెల్‌ను మేమే రక్షించుకుంటాం.. అమెరికాపై ఆధారపడం

ఎలాంటి ముప్పు ఎదురైనా ఇజ్రాయెల్ స్వయంగా ఎదుర్కొంటుందని ఆయన స్పష్టంగా తెలిపారు. ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అంటూ వ్యాఖ్యలు చేశారు.గాజా కాల్పుల విరమణ ఒప్పందం పురోగతిపై చర్చించేందుకు బుధవారం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో నెతన్యాహు సమావేశమయ్యారు. వాన్స్–నెతన్యాహు సమావేశంలో గాజా పరిస్థితి, హమాస్ కార్యకలాపాలు, యుద్ధానంతర పునరావాసం, అంతర్జాతీయ సాయంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ క్రమంలో నెతన్యాహు మాట్లాడారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరిస్తే భవిష్యత్తులో ఆ ప్రాంతం నుంచి ఉద్భవించే భద్రతా ముప్పులకు ఇజ్రాయెల్ సమాధానం చెప్పే అవకాశాలు తగ్గిపోతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అని స్పష్టం చేశారు. గాజా యుద్ధం తరువాత భవిష్యత్తు పరిపాలనపై అంతర్జాతీయ వర్గాలు వివిధ ప్రతిపాదనలు చేస్తుండగా నెతన్యాహు వ్యాఖ్యలు కీలకంగా మారాయి.అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, నెతన్యాహు కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ వాన్స్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్, అమెరికా ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. హమాస్‌ను నిరాయుధీకరణ చేయడం, ఆ సంస్థ ఇకపై ఇజ్రాయెల్‌కు ముప్పుగా మారకుండా చూసుకోవడం, గాజాను పునర్నిర్మించడం వంటి అంశాలు సులభం కావు. కానీ మేము ఆశావహ దృక్పథంతో ముందుకు వెళ్తున్నాం’ అని చెప్పుకొచ్చారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

రామచందర్ రావు కోరారు. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ప్రభుత్వం సమగ్ర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్ రావు వెల్లడించారు.

## ఆ సంఘటన తలుచుకుంటే ఇప్పటికీ కన్నీళ్లొస్తాయి

జయప్రకాశ్ నారాయణ్ తన జీవితంలో జరిగిన ఓ సున్నితమైన, తనను ఎంతగానో ప్రభావితం చేసిన సంఘటనను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. తన ఉద్యోగ జీవితం తొలినాళ్లలో ఓ నిరుపేద మహిళ తన మనవడి చదువు కోసం పడిన ఆవేదన తనను తీవ్రంగా కదిలించిందని, ఆ సంఘటనను తలుచుకుంటే ఇప్పటికీ తన కళ్లలో నీళ్లు తిరుగుతాయని వెల్లడించారుఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్న జేపీ, ఆ సంఘటన గురించి వివరిస్తూ.. “అది 1983-84 మధ్యకాలం, నాకు పెళ్లైన కొత్త రోజులు. నేను సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు 50 ఏళ్ల వయసున్న ఓ పేద మహిళ, ఆసుపత్రిలో క్లీనింగ్ సిబ్బందిగా పనిచేసేది. కొడుకు చనిపోవడంతో మనవడిని తనే పెంచుకుంటోంది. వాడిని ఓ ప్రైవేట్ మిషన్ స్కూల్‌లో చేర్పించాలని ప్రయత్నించింది, కానీ సీటు దొరకలేదు. ఆమె నా దగ్గరికి వచ్చి, ఫీజు కూడా కడతానని చెబుతూ నా కాళ్లపై పడి వెక్కివెక్కి ఏడ్చింది. ఈ దేశంలో ఓ నిరుపేద కుటుంబం తమ పిల్లల చదువు కోసం కన్నీళు పెట్టుకుని కాళ్ల మీద పడే దుస్థితి ఉందంటే, సమాజంగా మనం సిగ్గుపడాలి. ఆ ఒక్క వ్యక్తి సమస్య కాదు, ఈ దేశంలో కోట్ల మంది తల్లిదండ్రుల విషాదం అదే” అని ఆవేదన వ్యక్తం చేశారు.తన వివాహం, కుటుంబ విషయాల గురించి మాట్లాడుతూ, “నేను నిజంగా ప్రేమించింది మా మామగారిని. ఆయన చాలా గొప్ప వ్యక్తి, గాంధేయవాది. ఆయన వ్యక్తిత్వం చూసే నాకు తమ కుమార్తెను ఇచ్చారు. పెళ్లికి ముందే నా భార్యతో చెప్పాను. నేను ఐఏఎస్ అధికారిగా ఎక్కువ కాలం ఉండను, దేశంలో మార్పు కోసం కృషి చేస్తానని స్పష్టం చేశాను. ఆమె అంగీకరించింది” అని తెలిపారు. భారతీయ కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని, ముఖ్యంగా మహిళలు కుటుంబ భారాన్ని మోస్తూ ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, తన భార్య, పిల్లల సహకారం కూడా అలాంటిదేనని జేపీ అన్నారు.తన పిల్లల గురించి చెబుతూ, అబ్బాయి ఓ ఎలక్ట్రానిక్ కంపెనీలో పనిచేస్తున్నాడని, అమ్మాయి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి, తాజాగా అమెరికాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (రెసిడెన్సీ)కి ఎంపికైందని సంతోషం వ్యక్తం చేశారు.

## నేను ఆధారాలు లేకుండా ఏనాడు మాట్లాడలేదు

తాను ఆధారాలు లేకుండా ఏనాడు మాట్లాడలేదని.. తనపై వ్యక్తిగత దాడికి పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. “11.04.25న మీడియా సమావేశంలో గోశాలలో గోవులు అధికంగా మరణిస్తున్నాయని నేను మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నా” అని భూమన స్పష్టం చేశారు.“గోవుల పట్ల నిర్లక్ష్యంగా తగదని నేను మాట్లాడాను. పోలీస్ విచారణకు పిలిచారు. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండ అసభ్య పదజాలంతో కూటమి నేతలు ఆరోపణలు చేస్తున్నారు. నేను వాస్తవాలు చెబితే సమాధానాలు ఇవ్వడం లేదు. వాళ్ల మీడియాలో నాపై విష ప్రచారం చేస్తున్నారు. మీ చేతిలో అధికారం ఉంది. విచారణ చేయించాలి కదా?” అంటూ భూమన ప్రశ్నించారు.

## జగన్ సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు

వైసీపీ అధినేత జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ తీరు “పాపాలు చేసేవాళ్లు నీతులు చెప్పినట్లుగా” ఉందని సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరిగిన అనేక వ్యవహారాలకు బాధ్యత వహించకుండా, సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.“పాపాలు చేసేవాళ్లు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది. జగన్ ప్రెస్ మీట్‌లో చేసిన కామెంట్లు వింటే, ఏదో నీతులు చెప్పినట్టుగానే ఉన్నాయి” అని సోమిరెడ్డి తన విమర్శలకు పదును పెట్టారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో జగన్ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. “గతంలో అదే డేటా సెంటర్‌ను ఒక గోడౌన్ మాత్రమేనని, అక్కడ అంత సీన్ లేదని తమ సొంత పత్రిక సాక్షిలో కథనాలు రాయించారు. ఇప్పుడు అదే ప్రాజెక్టును తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇలా మాట్లాడటానికి సిగ్గు, బుద్ధి ఉండాలి” అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గతంలో కియా మోటార్స్‌ను తన తండ్రే తెచ్చారని చెప్పిన జగన్, ఇప్పుడు గూగుల్ క్రెడిట్ కూడా తానే కొట్టేయాలని చూస్తున్నారని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించడం చేతకాక, జాకీ వంటి డ్రాయర్ల కంపెనీని కూడా వెళ్లగొట్టిన ఘనత జగన్‌దని సోమిరెడ్డి ఆరోపించారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

కర్నూలు బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ఈ ఘటన విచారకరమని పేర్కొన్నారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. మృతులకు సంతాపం ప్రకటించారు.ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధాని కార్యాలయం.. మృతుల కుటుంబాలకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అలాగే, క్షతగాత్రులకు 50వేల తక్షణ సాయం ఇవ్వనున్నట్టు తెలిపింది.

## హౌసింగ్, రెవెన్యూ సంస్కరణలపై చర్చించాం

మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో పేదలకు ఇళ్లు ఇవ్వడానికి గల హౌసింగ్, రెవెన్యూ సంస్కరణల జీవోఎంలపై చర్చించామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. సర్వీస్ ఇనామ్ భూముల విషయంలో కమిటీలు వేసి మంచి పాలసీ తీసుకురావాలనే నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల హౌసింగ్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం ఆరా

ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. ఈ ఘటన నుంచి 21 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. వీరితో తెలంగాణకు సంబంధించిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నుంచి పలువురు ప్రయాణికులు బెంగళూరుకు వెళ్లారు. సూరారంలో ఇద్దరు, జేఎన్‌టీయూ వద్ద ముగ్గురు ప్రయాణికులు బస్సు ఎక్కారు. సూరారం వద్ద ఎక్కిన గుణసాయి కిటికీలోంచి దూకి సురక్షితంగా బయటపడగా.. మరో వ్యక్తి ప్రశాంత్ ఫోన్ సిచ్ఛాఫ్ వస్తోంది. జేఎన్‌టీయూ వద్ద ఎక్కిన ముగ్గురిలో ఒకరు సురక్షితంగా బయటపడగా.. మరో ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. అంతేకాకుండా.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరుకు చెందిన తల్లీ కుమారులు పిలోమి నాన్ బేబీ(64), కిషోర్ కుమార్(41) ఇటీవల దీపావళి పండగకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు.గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేద్కర్ కూడలి వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈ లోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనేది తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్?రెడ్డిలతో కాన్ఫరెన్స్? నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్? లైన్? ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్?కో సీఎండీ హరీష్?ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.గద్వాల కలెక్టర్, ఎస్పీ అక్కడే అందుబాటులో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మృతుల గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది

ఎం.శ్రీరామచంద్ర– అసిస్టెంట్ సెక్రటరీ–991291954

ఈ.చిట్టిబాబు–సెక్షన్ ఆఫీసర్–9440854433

గద్వాల్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబర్–9502271122

కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్ నంబర్ 9100901599–9100901598

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూం నంబర్ 9100901604

గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 8712661828

బాధిత కుటుంబాలు.. ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సెక్షన్ 21(3) తొలగింపునకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం తీసుకురానుంది.కాగా, స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్లే అంశంపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోలు 9, 41, 42ల అమలును రాష్ట్ర హైకోర్టు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం విదితమే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహా కోరింది. ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశంలో న్యాయ నిపుణులు ఇచ్చిన సలహాపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనుంది.

# మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ), సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎందుకు ఎంచుకోవాలో వివరించారు.

పెట్టుబడులకు మూడు ప్రధాన కారణాలు

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. “మొదటిది, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం ఉంది. భారీ ప్రాజెక్టులను ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా మెండుగా ఉంది. రెండో కారణం, మేం ఒక స్టార్టప్ స్టేట్ మాదిరిగా దృఢ సంకల్పంతో పనిచేస్తాం. ఒకసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తిచేయడమే మా లక్ష్యం. మూడోది, మాది జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూనే, రాష్ట్రానికి మేలు చేకూర్చేలా జాతీయ విధానాలను ప్రభావితం చేస్తాం” అని వివరించారు.

గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ ఉదాహరణలు

గూగుల్ ప్రాజెక్టు కోసం తాము పడిన శ్రమను లోకేశ్ గుర్తుచేశారు. “గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారి కార్యాలయానికి వెళ్లి ఏపీని ఎందుకు ఎంచుకోవాలో వివరించాను. వారు కోరిన విధానపరమైన మార్పుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లతో మాట్లాడి మార్పులు చేయించాం” అని తెలిపారు. కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయిన ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చామని, నవంబర్‌లో దీనికి శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు.గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని లోకేశ్ స్పష్టం చేశారు. “ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. ఆటోమోటివ్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ సహా 15 రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకుంటాం” అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆయన ఆహ్వానించారు.ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హోటల్ ది రెసిడెన్సీ హాల్ లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారన్నారు. పెద్ద ప్రాజెక్టులను రాష్ట్రానికి ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసని తెలపారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందని స్పష్టం చేశారు.ఏపీ స్టార్టప్ స్టేట్ అని, చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నామని తెలిపారు. ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్ అని భరోసానిచ్చారు. ఇచ్చిన హామీని అమలుచేయడం మాకు చాలా ముఖ్యమని అన్నారు. అందుకు ఉదాహరణగా ఏపీలోని విశాఖలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా సెంటరును ఉదాహరించారు. విధానాలను సులభతరం చేయడం, అనుమతుల మంజూరు, స్థలం కేటాయింపు వంటివి ప్రభుత్వం దగ్గరుండి చూస్తోందన్నారు. అందుకే ప్రాజెక్టులు విజయవంతం అవుతాయన్నారు. ఏపీకి గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం కేవలం ఆరంభం మాత్రమేనని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ఈ సవాళ్లను అవకాశాలుగా మలచుకోవాలని అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామని ఆస్ట్రేలియా ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం 180 బిలియన్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నామని, దీనిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తీసుకెళ్తామని చెప్పారు. కేవలం ఒకటి, రెండు రంగాలపైనే దృష్టిపెట్టకుండా 15 రంగాలపై దృష్టి కేంద్రీకరించామన్నారు. వాటిని క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తామన్నారు. ఆటోమోటివ్, సిమెంట్, పునరుత్పాదక రంగం, ఎలక్ట్రానిక్స్, కంప్రెస్డ్ బయోగ్యాస్, ఫార్మా, స్టీల్, ఆక్వా, క్వాంటం కంప్యూటింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రకటించారు.దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉందన్నారు. విదేశీ పెట్టుబడుల ద్వారా త్వరలోనే నెంబర్ వన్ అవుతామని ధీమా వ్యక్తం చేశారు. కేవలం ఎంవోయూలను కుదుర్చుకోవడమే కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్ కోసం కృషిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో జరగబోయే పార్ట్ నర్ షిప్ సమ్మిట్ కు హాజరై పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలించాలని కోరారు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై కేసీఆర్ వారితో చర్చించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలపై చర్చించారు. మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజల వద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలతో కేసీఆర్ పునరుద్ఘాటించారు.నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మొత్తం 19 మంది చనిపోయారు... బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నాం

ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ భయంకర ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ప్రమాదంపై లోతైన దర్యాప్తు కోసం 16 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.శుక్రవారం కర్నూలులోని వ్యాస్ ఆడిటోరియంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ప్రమాద వివరాలను వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సులో నలుగురు చిన్నారులు, 39 మంది పెద్దలు ఉన్నారని హోం మంత్రి తెలిపారు. 19 మంది చనిపోయారని వెల్లడించారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఆరుగురు చొప్పున, కర్ణాటక, తమిళనాడు నుంచి ఇద్దరు చొప్పున, బీహార్, ఒడిశా నుంచి ఒక్కొక్కరు ఉన్నారని ఆమె వివరించారు. మరో మృతదేహాన్ని ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. ప్రమాదంలో గాయపడిన తొమ్మిది మందికి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

డీఎన్ఏ పరీక్షలతో మృతదేహాల గుర్తింపు

ప్రమాద తీవ్రతకు మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని హోం మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. శాంపిల్స్ సేకరించి, కుటుంబ సభ్యుల డీఎన్ఏతో సరిపోల్చిన తర్వాతే మృతదేహాలను వారికి అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టవచ్చని, బాధితుల కుటుంబాలు సహకరించాలని కోరారు.ఈ దారుణ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దర్యాప్తును ముమ్మరం చేశామని మంత్రి అనిత తెలిపారు. బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం ఆధారంగా కొన్ని కీలక అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను నిగ్గు తేల్చేందుకు 16 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. దర్యాప్తు నివేదిక వీలైనంత త్వరగా ప్రభుత్వానికి అందుతుందని పేర్కొన్నారు.

బాధితులకు ప్రభుత్వ అండ

అనంతరం, రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తక్షణ సహాయక చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదంలో మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయి.కోల్పోవడం మనసును కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు. తమ వారిని కోల్పోయిన కుటుంబాలు బాధలో బయటపడాలని ప్రార్థించారు.

## ఘోర ప్రమాదం తీవ్రంగా కలచివేస్తోంది

అలాగే.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. “కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు సజీవ దహనమవడం అత్యంత విషాదకరం. ఈ ఘోర ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి” అని ట్వీట్ చేశారు. మరోవైపు.. ఘటనను దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అధికారులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన విచారం వ్యక్తం చేశారని సమాచారం ఆ వెంటనే సీఎస్ తో పాటు ఇతర అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత స్థాయి యంత్రాంగం అంతా ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి.. మృతుల సంఖ్య పెరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది.ఇటు.. కర్నూలు బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఆయన. ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉంటే..

ప్యాసింజర్స్ లిస్ట్‌లో అత్యధికం హైదరాబాద్‌కు చెందిన వారే ఉండడం గమనార్హం. రాష్ట్రంలో నకిలీ మద్యం మాఫియాను వ్యవస్థీకృతం చేసి, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయలు నష్టం కలిగిస్తూ.. మీ జేబులు నింపుకోవడానికి దిగజారిపోయారంటూ సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా చిన్నపాటి నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీలు కన్పిస్తున్నాయని ఎత్తి చూపారు. నకిలీ మద్యం తయారు చేసేది, సరఫరా చేసేది.. షాపులు, అక్రమ (ఇల్లీగల్) పర్మిట్ రూమ్‌లు, బెల్ట్ షాపుల్లో విక్రయించేది చంద్రబాబు మనుషులేనని.. ఇలాంటి మాఫియాను ప్రపంచ చరిత్రలో ఎక్కడా చూసి ఉండరన్నారు. వాటాల పంపిణీలో తేడా రావడంతోనే నకిలీ మద్యం ఉదంతం బయటకొచ్చిందన్నారు. ఈ తరహా వ్యవస్థీకృత నేరం చేయడం చంద్రబాబుకే సాధ్యమని.. ఆయన కొడుకు లోకేశ్ కూడా ఏమాత్రం తక్కువ కాదంటూ దెప్పి పొడిచారు. నేరం చేసిన చంద్రబాబు.. దాన్నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి నింద మరొకరిపై వేస్తున్నారంటూ మండిపడ్డారు. నకిలీ మద్యం కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు చేయిస్తే తమ మూలాలన్నీ బయట పడతాయనే భయంతోనే.. తన మాఫియాలో భాగస్వామి అయిన విజయవాడ సీపీ రాజశేఖర్ నేతృత్వంలోని సిట్ విచారణకు ఆదేశించారంటూ తూర్పారబట్టారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. సాక్ష్యాధారాలను చూపుతూ నకిలీ మద్యం మాఫియా అరాచకాలను ఏకిపారేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. ‘ రాష్ట్రంలో వ్యవస్థీకృత పద్ధతిలో నకిలీ (ఇల్లిసిట్, స్పూరియస్) మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఇలాంటి మాఫియాను ప్రపంచ చరిత్రలో ఎక్కడా చూసి ఉండం. ఎక్కడ చూసినా చిన్నపాటి నకిలీ మద్యం ఫ్యాక్టరీలే కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం తయారు చేసి.. వాళ్ల మాఫియా లిక్కర్ షాపుల ద్వారా విక్రయాలు సాగిస్తున్నారు. ‘ ఈ ప్రభుత్వంలో మద్యం దుకాణాలు నడుపుతున్న వారందరూ టీడీపీ వాళ్లే. ఈ ప్రైవేటు మాఫియా నకిలీ మద్యాన్ని తయారు చేస్తుంది. వాళ్ల షాపుల ద్వారానే అమ్మకాలు సాగిస్తుంది.

# ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా

ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తాను చేపట్టనున్న ‘జాగృతి జనం బాట’ యాత్రకు ముందు ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.నిన్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా ‘జాగృతి జనం బాట’ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొనసాగుతుందని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యావంతులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు. యాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు.మరోవైపు, రాష్ట్రంలో గ్రూప్–1 నియామకాలపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా నియామకాలు చేపట్టడం వల్ల తెలంగాణ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కు గురువారం లేఖ రాసినట్లు వెల్లడించారు.అదేవిధంగా, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ (వీవోఏ)ల హక్కుల కోసం తాను పోరాడతానని కవిత భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వీవోఏల సంఘం నిర్వహించిన మహాధర్నాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వీవోఏల వేతనాన్ని రూ.26 వేలకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వారి హక్కుల సాధన కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు.కర్నూల్ బస్సు ప్రమాదం ఘటనపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత సోషల్ మీడియాలో స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తోన్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా వద్ద ప్రమాదానికి గురైన ఘటనలో 20 మందికిపైగా ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదిలా ఉంటే కర్నూల్ బస్సు ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ప్రమాదంలో 20 మంది మరణించారు.12 మంది ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు బైక్‌ను ఢీ కొట్టడంతో మంటలు చెలరేగి ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ప్రయాణికుల్లో హైదరాబాద్ వాసులు సైతం ఉన్నట్టు సమాచారం అందుతోంది.

# విద్యార్థులకు రెయిన్ కోట్లు అందజేత



**ఆలమూరు, అక్టోబర్ 24(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చింతలూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆలమూరు ఎంపీడీవో ఎ. రాజు, మండల విద్యాశాఖ అధికారి బి. అప్పాజీ చేతుల మీదుగా రెయిన్ కోట్లు అందచేశారు. చింతలూరు పాఠశాల విద్యార్థులు చేసే బోధన కృత్యాలు, సామాజిక సందేశ వీడియోలను సోషల్ మీడియా లో తిలకించిన ఏడిద గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వాసంశెట్టి శేషు కుమార్ విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయంలో వర్షం వలన ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో రెయిన్ కోట్లును సమకూర్చారు. అలాగే చింతలూరు గ్రామ టిడిపి అధ్యక్షులు వైట్ల గంగరాజు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమగు మిక్సీని బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రెయిన్ కోట్లు, మిక్సీని బహుకరించిన దాతలను ఎంపీడీవో అభినందించారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు పాఠశాలకు వివిధ సదుపాయాలు కల్పనలో కూడా చొరవ చూపిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దుర్గాదేవి, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు వైట్ల శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం.... ఇర్రిపాకలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం ఆవరణలో ప్రజల నుంచి శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వినతులు స్వీకరించారు. ఈ వినతుల పై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. జగ్గంపేట గ్రామానికి చెందిన వి రిషిత కైట్ విద్యాసంస్థల్లో బీటెక్ సి ఎస్ ఈ(ఏఐడి) బ్యాచ్ నందు అడ్మిషన్ కు అప్లై చేసుకుంది. అని ఈ అమ్మాయి ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అమరావతిలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ లో అర్జీ సమర్పించిందని మంత్రి లోకేష్ నాకు ఎండార్స్ చేయడం జరిగిందని వెంటనే ఈ అమ్మాయికి ఫీజు తగ్గించాలని చైర్మన్ పోతుల విశ్వం కు లెటర్ రాసి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్, జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షురాలు గున్నాబత్తుల అనూష కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండీ సేవాభావం అలవాటు చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి IPS





**తాడిపత్రి ( ఎబి నెట్వర్క్) అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు ఈ రోజు పెద్దపప్పూరు మండలం, జూటూరు గ్రామం జె.సి. దివాకర్ రెడ్డి అగ్రికల్చర్ కాలేజీలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తాడిపత్రి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... దేశం మరియు ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని చెప్పారు. పోలీసు అధికారులు తమ విధుల్లో ఎన్నో అపాయాలు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొంటూ ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తారని వివరించారు. అలాగే, విద్యార్థులు కూడా తమ జీవితంలో క్రమశిక్షణ, కష్టపడే మనసు, సేవాభావం వంటి విలువలను అలవర్చుకోవాలని... భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా ఆలోచించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థుల్లో పోలీసు సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఎస్సే రైటింగ్ పోటీ నిర్వహించబడింది. ఇందులో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ జానకినాథ రెడ్డి, అధ్యాపకులు, పోలీసు అధికారులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామసుబ్బయ్య, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగేంద్ర ప్రసాద్, పోలీసు సిబ్బంది జయన్న, నరసింహులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లువ్వసింగి పంచాయతీ కొత్తగా ఏర్పాటు చేసే మద్దిగరువులో మండలం లో కలపవదు



**జి.మాడుగుల, అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** లువ్వసింగి పంచాయతీని కొత్తగా ఏర్పాటు చేసే మద్దిగరువు మండలంలో కలప వద్దని పంచాయతీ ప్రజలు, ఏకగ్రీవంగా తీర్మానం చేసి జి.మాడుగుల తహశీల్దార్ కు శుక్రవారం పిర్యాదు చేశారు. మద్దిగరువు మండలం ఏర్పాటు చేస్తే దూర ప్రాంతం కావడంతో పాటు, అన్ని రకాల దూరం కావడం వల్లా మద్దిగరువు లో కలప వద్దని పంచాయతీ ప్రజలు తిరస్కరిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీలో నాలుగు పిసా క్లస్టర్లు సైతం వ్యతిరేకంగా తీర్మానం చేసిందని ఎంపీటీసీ సన్యాసి దొర తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మద్దిగరువు మండలంలో లువ్వసింగి పంచాయతీ కలప వద్దని మాజీ ఎంపీపీ ఎస్వీ రమణ అన్నారు. భౌగోళిక పరిస్థితుల దృష్టా మద్దిగరువులో విలీనం చేయడం ను ఆయన వ్యతిరేకించారు. అనంతరం పాడేరు సబ్ కలెక్టర్ కు పిర్యాదు చేయడానికి పాడేరు వెళ్ళారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొండపల్లి సత్యనారాయణ, రీమలి కొండబాబు, పిసా కమిటీ వాళ్ళు, పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత అనంత భారతదేశం" సాధ్యమే :డా.E.B.దేవి.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి



**అనంతపురం (ఏబీ నెట్వర్క్) అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న జరుపుకునే ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రజలందరికీ తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ, మన జిల్లా మరియు దేశం పోలియో రహితంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొనాలని కోరుతోంది. భారతదేశం 2014 సంవత్సరంలో పోలియో రహిత దేశంగా ప్రకటించబడింది. ఇది ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు మరియు ప్రజల సహకారంతో సాధ్యమైంది. అయినప్పటికీ, ప్రపంచంలోని కొన్ని దేశాలలో ఇంకా పోలియో వ్యాధి ఉన్నందున జాగ్రత్త మరియు పూర్తి టీకా రక్షణ అవసరం. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి ప్రతి జాతీయ మరియు ఉపజాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సమయంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఇప్పటికే టీకాలు వేసుకున్న పిల్లలకు కూడా ఈ చుక్కలు అదనపు రక్షణను అందిస్తాయి. ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి పల్స్ పోలియో కార్యక్రమం మరియు రోటిన్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ పరిధిలోని ప్రతి చిన్నారి టీకా రక్షణ పొందేలా కృషి చేయాలి. మన అందరి కృషితోనే " అవుతుంది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అనంతపురము .

# భారీ వర్షాలపై మరో 2 రోజులపాటు అప్రమత్తంగా ఉండాలి

అధికారులు సిబ్బందికి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్లతో సమీక్ష





**అనంతపురం, ఏబీ నెట్వర్క్) అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):-** మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. నగరంలో గత రెండు రోజులు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ నందు అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇంజనీరింగ్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్లు ఈ సమీక్షలో పాల్గొని.. వర్షాలపై తీసుకుంటున్న చర్యల్ని వివరించారు. గురువారం రాత్రి వర్షం కురిసిన సమయంలో అధికారులు, పోలీసులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాగా స్పందించారన్నారు. అర్ధరాత్రి వేళలో కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా కాల్వల వద్ద చర్యలు చేపట్టారన్నారు. అయితే వర్షాలు ఇంకా ఎక్కువగా ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. ప్రజలకు తగిన సూచనలు చేయాలన్నారు. నడిమి వంక, మరువ వంక, నగర శివారు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎక్కడైనా పూడిక ఎక్కువగా ఉన్నా.. ప్రవాహానికి అడ్డంకులు ఉన్నా అక్కడ పనులు చేపట్టాలన్నారు. నగరంలో వంకల చుట్టూ ఆక్రమణలు ఉన్నాయని.. దాని వలనే ముంపు సమస్య వస్తోందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని పూర్తి స్వేచ్ఛనిచ్చినా ఎందుకు స్పందించలేదన్నారు. ప్రస్తుతం ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలతో వాటిని పట్టించుకోకుండా ఉండొద్దని భవిష్యత్ లో వచ్చే పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది, కార్మికులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. దీనిపై ఎన్నిసార్లు చెప్పిన తీరు మారడం లేదన్నారు. ఇలా ఉంటే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# డ్రగ్స్ మరియు గంజాయిలను అన్ని శాఖల సమస్యను అరికడతాం అనంతపురం: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం, ఏబీ నెట్వర్క్) అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు %-% అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, %చీజూ=ణ%) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సామాజిక సంక్షేమ శాఖ (ఎన్ఎంబిఏ), డిఎంహెచ్ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ శాఖ, డిఈఓ, ఆర్ఐఓ, మరియు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ విభాగం అందరూ కలిసి విద్యార్థులు మరియు ప్రజలలో ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, %ు=% కోడ్ గురించి, అలాగే డ్రగ్స్ మరియు గంజాయి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. డీ-అడిక్షన్ సెంటర్ మరియు ప్రిజన్ వార్డ్ లను బలంగా ఏర్పాటు చేయాలని, డ్రగ్ వ్యసన బాధితుల పునరావాసానికి సమర్థవంతంగా పనిచేయాలని డిఎంహెచ్ఓ మరియు జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. మున్సిపల్ మరియు పంచాయతీ అధికారులు తమ పరిధిలోని విడిచి పెట్టబడిన మరియు అనుమానాస్పద ప్రదేశాలను పర్యవేక్షించాలి, మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ నిధులను (ఎన్ఎంబిఏ) డ్రగ్స్ మరియు గంజాయి అవగాహన కార్యక్రమాల కోసం సక్రమంగా మరియు పారదర్శకంగా ఉపయోగించాలని వికలాంగుల సంక్షేమ శాఖ ఎడిని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణలో జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. వాహనాల తనిఖీలను మరింత బలోపేతం చేసి, డ్రగ్స్ మరియు గంజాయి రవాణాను నిరోధించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిటిసిని ఆదేశించారు. డిఎంహెచ్ఓ తమ పరిధిలోని పిహెచ్సిలు, ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంల ద్వారా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మరియు %ు=% కోడ్ విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ స్థాయిలో ప్రజల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించాలన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని, డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో ప్రభుత్వ-ప్రజా భాగస్వామ్యం అత్యంత అవసరమని సూచించారు. - ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డీఈవో ప్రసాద్ బాబు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎఫ్ఆర్ఓ శివరాం, జిజిహెచ్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, జిల్లా సిరికల్చర్ అధికారి విజయకుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోరక్షకుడు సోను ఆలియాస్ ప్రశాంత్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.....పాలచర్ల నాగేంద్ర చౌదరి







**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** స్థానిక హై స్కూల్ వద్దగల శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ జగ్గంపేట, ఆధ్వర్యంలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహకఅధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హిందూ బంధువులు కలిసి గో సంరక్షకుడు సోను అలియాస్ ప్రశాంత్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిషేధించాలని, డిమాండ్ చేస్తూ నిన్న జరిగిన హైదరాబాదులో ఘటన గో సంరక్షకుడు ప్రశాంత్ పై జరిగిన దాడి మీ అందరికీ తెలిసిందే, దేశవ్యాప్తంగా చర్చనీయంగా మారిందిఅనిఅన్నారు.మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో సంరక్షణ కార్యకర్త సోను, అలియాస్ ప్రశాంత్, అక్రమంగా కబేలలకు తరలిస్తున్న గోవులను, అడ్డుకుంటున్న పరిస్థితుల్లో గోవులను తరలించే మాఫియా ముఠాలు దారుణంగా సోను పై కార్పులు జరపటంపై మేము ఖండిస్తున్నాం అని అన్నారు. ఆయనతో పాటు మిగతా ఉన్న గో రక్షకులు వెంటనే సికింద్రాబాద్ లో ఉన్న యశోద హాస్పిటల్ కి తరలించడం వారికి ట్రీట్మెంట్ జరుగుతోంది, సోనుని చూడడానికి హాస్పిటల్ దగ్గర గోరక్షకులు హిందూ బంధువులు వేలాదిగా వెళ్లడం జరుగుతుంది, సోను తల్లి గ మాట్లాడిన మాటలు యావత్ హిందూ బంధువులు అందరూ కూడా గర్వించే విధంగా ఉన్నాయి అన్నారు.మేము వాల్మీకి సామాజిక వర్గం హిందువులం మా సనాతన ధర్మం కోసం గోమాత కోసం ఇంకో 10 మంది కొడుకుల్ని ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను, రోజు నా కొడుకుల్ని కాల్చారు అని చెప్పేసి ఈ కార్యక్రమం ఇంతటితో భయపడి ఆగిపోవడం జరగదు , గోవులని ని తరలించే మాఫియా ముఠాలు కి వార్నింగ్ ఇవ్వడం జరిగింది, అలాంటి మహాతల్లి దేశం కోసం ధర్మం కోసం ఒక పది మంది కొడుకులు ఇస్తానని ఆ తల్లికి పాదాభివందనాలు తెలియజేసుకుంటూ, మేం కూడా ఈరోజు మా జగ్గంపేట గ్రామంలో మా సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద, సోను త్వరగా కోలుకోవాలని, ప్రత్యేక పూజలు చేస్తున్నాము, అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్ 48 లో గోవుల గురించి ప్రత్యేక చట్టం తీసుకువచ్చారు, కానీ ఇప్పుడు అవి అమలులో లేని పరిస్థితిలో ఉన్నాయి, గోవులను సంరక్షించాలి గో జాతిని పెంపొందించాలి గో ఆధారిత వ్యవసాయం చేయాలి గోవధ చేసేవారికి ప్రత్యేక శిక్షలు ఇవన్నీ ఆర్టికల్ 48 లో ఉన్నాయి, అలాగే మా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో గాని ఇక్కడ నేషనల్ హైవేలో గాని అక్రమంగా తరలిస్తున్న గోవులను మేము కూడా మా గోరక్షకులు 24 గంటల వెళ్లి వెహికల్స్ అన్నీ కూడా పరిశీలిస్తూ ఉంటాం ఇకనుంచి మేము కూడా ఇప్పుడు దాకా మేము గోవులని తరలించే వెహికల్స్ ని పట్టుకుని పోలీస్ స్టేషన్ కి అప్ప చెప్పడం జరిగేది, ఏదైతే హైదరాబాదులో ఈ ఘటన జరిగిందో అన్యాయంగా కాల్పులు జరిపారు. ఇకనుంచి మేము సహించేది లేదు, గోవులని తరలించే మాఫియా ముఠాలకి, ఇదే మా వార్నింగ్. ఖబడ్దార్, గోవులని మా గోమాతలను ఎవరైనా అన్యాయంగా తరలిస్తే వారి తాటకి తీస్తామని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఇంచార్జి పీడీగా డిసిఓ అరుణకుమారి



**అనంతపురం, ఏబీ నెట్వర్క్) అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఐసీడీఎస్ అనంతపురం జిల్లా ఇన్చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్(పీడీ)గా డిసిఓ కడప అరుణకుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఉదయం డిసిఓ ఐసీడీఎస్ జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు. డిసిఓకి మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, నోడల్ ఆఫీసర్ వనజాక్షి, సీనియర్ అసిస్టెంట్లు దువ్వూరు బాబా నూరుద్దీన్, ధనలక్ష్మి, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఖాజీ రఫీమున్నీసా, డీసీపీఓ మంజునాథ్, చైల్డ్ లైన్ కృష్ణమాచారి, ఇస్నిప్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ షాహిన, సిబ్బంది స్వాగతం పలికారు. పూల మొక్క అందించారు. శాలువ కప్పి సన్మానించారు. అనంతరం సిబ్బందితో ఆమె పలు అంశాలపై సమీక్షించారు.

# కార్తీక వన సమారాధనకు కుసుమంచి శ్రీనివాసరావు ను ఆహ్వానించిన వాసవి ఆర్యవైశ్య సంఘం



**శంఖవరం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన శంకవరం గ్రామంలో ఆదివారం జరిగే వన సమారాధనకు ముఖ్యఅతిథిగా ప్రముఖ పుణ్యక్షేత్రంగా పిలవబడిన ఆంధ్ర శబరిమలై ధర్మకర్త కుసుమంచి శ్రీనివాసరావుని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ%శీ% ప్రెసిడెంట్ బోండా రమేష్, ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి మాట్లాడుతూ వన సమారాధన అనేది కార్తీక మాసంలో బంధుమిత్రులు కలిసి ఉసిరి చెట్టు నీడలో భోజనం చేసే ఒక పండుగ అని ఇది ప్రకృతితో మనకున్న బంధాన్ని గుర్తుచేసుకునే రోజుగా చెప్పవచ్చు అన్నారు. వన సమారాధన ప్రధాన ఉద్దేశ్యం సమాజంలోని ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, మానవ సంబంధాలు పెంపొందించుకోవాలని. కార్తీక వన సమారాధన బంధుమిత్రులతో కలిసి. ప్రకృతితో అనుబంధాన్ని పెంచుకోవడానికి. అందరూ కలిసిమెలిసి ఉండాలనే సంకల్పంతో. మానవ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి. ఈ మాసంలో చేసే వనభోజనాలు శివుడికి, విష్ణువుకు ప్రీతికరమైనవిగా భావిస్తారు. ఇది పుణ్యఫలితాలను ఇస్తుందని, మోక్షానికి దారితీస్తుందని నమ్ముతారు శ్రీనివాసరావు గురుస్వామి అన్నారు, ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ మెడికల్ షాప్ అధినేత బోండా జగదీష్, ప్రముఖ వ్యాపారవేత్త రంగా లక్ష్మీనారాయణ మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు,

# కర్నూలు బస్సు ప్రమాదంలో జిల్లా యువతి సజీవ దహనం



**గుండాల అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలంలోని వస్తు కొండూరు గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగిని అనూష సజీవ దహనం అయ్యింది. దీపావళి పర్వదినం సందర్భంగా సంతూర్ కి వచ్చిన ఆమె తిరిగి ఉద్యోగ అవసరాల రిత్యా బెంగళూరుకు ప్రయాణంలో భాగంగా ఖైరతాబాద్ లో బస్సు ఎక్కింది. బస్సు ప్రమాదంలో అనూష మరణించిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు....

# పలు వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బూడిద



**ఆలేరు అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి వివాహాలు శుక్రవారం నాడు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# సాధారణ వ్యక్తిల సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** పింఛన్ కోసం గత రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న ఓ పెద్దవిడా తన చివరి ప్రయత్నంలో భాగంగా శుక్రవారం నాడు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళింది. కానీ కార్యాలయంలో కలెక్టర్ లేరని సిబ్బంది చెప్పడంతో చేసేది ఏమీ లేక నిరాశతో కార్యాలయం ముందు మెట్లపై కూర్చుండిపోయింది. ఇంతలోనే సూటు, బూటు వేసుకున్న ఓ వ్యక్తి ఆ వృద్ధురాలు దగ్గరకు వచ్చి, ప్రక్కన కూర్చుండి, పెద్దావిడతో మాట్లాడుతూ ఏం పెద్దమ్మ ఏం కావాలి అని అడిగారు. ఆ వృద్ధురాలు సమాధానం ఇస్తూ, గత రెండేళ్ల నుండి పెన్షన్ వస్తలేదు బిడ్డ, పెద్ద సార్ ను కలుద్దామని వచ్చిన అని తెలిపింది. ఆమెతో పాటు మెట్లపై కూర్చుని ఎంతో ఆప్యాయంగా వివరాలు అడిగి తెలుసుకున్న ఆ వ్యక్తి వెంటనే సంబంధిత అధికారికి చరవాణిలో సమస్యను తెలిపి, పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్ ఆ పెద్దామెతో మాట్లాడి సమస్యను పరిష్కరించి, సాధారణ వ్యక్తిల ప్రజలతో కలవడాన్ని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆ తనతో మాట్లాడుతున్న వ్యక్తి కలెక్టర్ అని ఆ పెద్దమ్మకు తెలియదు, కానీ తాను ఎవరో కూడా ఆయన ఆమెకు చెప్పలేదు. పెద్దమ్మ సమస్యను మాత్రం క్షణాల్లో పరిష్కరించారు. తనకు ఎంతో ఆప్తుడైన వ్యక్తి వద్ద కష్టం చెప్పుకున్నట్లు ఆమె గోడు వెళ్ళబోసుకోగా, ఎంతో ఓపికగా ఆయన సమస్య విని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించి, పరిష్కారం కోసం పనిచేసిన వ్యక్తి జిల్లా కలెక్టర్ అని తెలియడంతో పెద్దమ్మ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కలెక్టర్ నిరాడంబరత్వానికి ఆమె విస్తు పోయింది. మెట్లపై కూర్చున్న వృద్ధురాలతో ముచ్చటిస్తున్న కలెక్టర్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్ కు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నాయి. కలెక్టర్ పనితీరును పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తూ, మెచ్చుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి మండలంలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన గిరిజన వృద్ధురాలు అజ్మీర మంగమ్మ (70) కి గత కెసిఆర్ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ కోసం గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నట్లు చెప్పింది. చివరికి చేసేదేం లేక (ఫిబ్రవరి 26) కలెక్టర్ కార్యాలయానికి వచ్చి మెట్లపై కూర్చుంది, ఆ సమయంలో నాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డితో కలిసి పట్టణ ప్రగతి కార్యా కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ మొహమ్మద్ అబ్దుల్ అజీం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రిగారి కార్యక్రమంలో బిజీబిజీగా ఉన్న కలెక్టర్ అజీమ్, తన కార్యానికి వస్తూనే మెట్లపై కూర్చుని ఉన్న వృద్ధురాలని గమనించారు. వెంటనే సమస్య గురించి ఆరా తీశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సుమతితో చరవన్లో మాట్లాడి అజ్మీర మంగమ్మకు పెన్షన్ మంజూరు చేయాలని ఆదేశించారు....

# గుంతల మయంగా డోన్ ప్రధాన రహదారి..!

## పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం









**వెల్దుర్తి, అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణంలోని ప్రధాన రహదారి డోన్ రైల్వే గేట్ నుండి తాసిల్దార్ కార్యాలయం మీదుగా హనుమాన్ జంక్షన్ వరకు, అలాగే పాత బస్టాండ్ నుండి రామలకోట బ్రిడ్జి వరకు గుంతలతో నిండిపోయి ప్రమాద రహదారిగా మారిపోయింది. వర్షాలు పడకపోయినా రహదారి గుంతలు వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారగా, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు, పాఠశాల పిల్లలు, ఉద్యోగులు ఈ మార్గంలో ప్రయాణం చేస్తుంటే రోడ్డు దుస్థితి ప్రజలలో తీవ్ర అసహనాన్ని రేకెత్తిస్తోంది. గుంతలలో చిక్కుకుని వాహనాలు దెబ్బతింటున్నా, ప్రయాణికులు పడే ఇబ్బందులు చూసినా అధికారులు చూసి చూడనట్టే ఉన్నారు. "ఈ పరిస్థితి ఎన్ని రోజుల పాటు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**స్థానికులు పత్రిక విలేఖర్లతో మాట్లాడుతూ..**

"ప్రతిరోజూ ఈ రహదారిపై ప్రమాదం తృటిలో తప్పుతుంది. కర్నూల్ వైపు వెళ్లాలంటే గుంతలతో పోరాడాల్సిందే. అధికారులు వస్తే రోడ్ పక్కనే తిరిగి వెళ్తారు, కానీ చర్యలు మాత్రం ఉండవు," అని ఒక వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మరోవైపు పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా పరిస్థితిని పట్టించుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఆర్ అండ్ బి శాఖ తక్షణం స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని, ప్రజా ప్రయాణానికి సౌలభ్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఎన్నికల సమయంలో రోడ్లు బాగుచేస్తామంటారు, కానీ ఇప్పుడు మౌనం వహిస్తున్నారు. రోడ్డు కాదు, గుంతల సముద్రం అయిపోయింది" అని స్థానిక వ్యాపారులు వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలు రోడ్డు గుంతల్లో కలిసే ముందు అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పత్తి కొనుగోలు లో అక్రమ ల కి పాల్పడితే కఠిన చర్యలు



రైతులను మోసం చేస్తే ఎంతటి వారి నేనా ఉపేక్షించేది లేదు.

కపాస్ కిసాన్ యాప్ ను పత్తి రైతులు వినియోగించుకోవాలిబి

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి.

**సూర్యాపేట, అక్టోబర్ 24,(అఖండ బూమి న్యూస్):** పత్తి కొనుగోలు లో అక్రమ ల కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్క పత్తి రైతు కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించుకోవాలనీ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని బాలే%శీ%ల గ్రామంలోనీ మజీ%శీ%త్ కాటన్ మిల్లు లో సి. సీ. ఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి మాట్లాడుతూ.. రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, గత ప్రభుత్వం పత్తి రైతులను పట్టించుకోకపోవడంతో రైతులు గోసపడ్డారన్నారు. రైతుల కోసం ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి ఒక్క పత్తి రైతు ఇక పత్తిని అమ్ముకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. ప్రతి పత్తి రైతు ఈ కపాస్ కిసాన్ యాప్ లో ఏ తేదీన, ఏ సమయాన ఏ మిల్లులో అమ్ముకోవాలో స్లాట్ బుక్ చేసుకోనే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్క రైతు తమ సమయానికి అనుకూలంగా పత్తిని తాలు లేకుండా, గింజ లేకుండా, రంగు మారిన పత్తిని ఎండపెట్టుకొని కపాస్ కిసాన్ యాప్ లో సూచించిన మిల్లులో అమ్ముకోవాలని సూచించారు. పత్తి తేమ శాతం 8%.నుండి 12% ఉంటే మద్దతు ధర పొందచ్చుఅన్నారు. నవంబర్ నెల లో ప్రారంభించాల్సిన సి సీ ఐ కొనుగోలు కేంద్రాన్ని రైతుల కోసం 20 రోజుల ముందుగానే ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామాలలో ఎవరైనా పత్తి కోసం తక్కిడి తూకాలు వేసి రైతులను మోసం చేస్తే ఎంతటి వారి నేనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల కోసం గ్రామాలలో ఏఈఓ ల వద్ద క్లస్టర్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. అలాగే సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో, మిల్లులలో కపాస్ కిసాన్ యాప్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీఐ కేంద్రాలకు తరలిస్తున్న పత్తి రైతుల వద్ద ఎవరైనా లంచం అడిగితే 7330733970 ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో కానీ సిసిఐ కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో కి వెళ్లి తూనికల కొలతల శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని తనిఖీలు చేపడతామన్నారు. రైతుల కోసం నిరంతరం కృషి చేస్తూ వారి ప్రయోజనాలను కాపాడుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ అధికారి నాగేశ్వర్ శర్మ, సిసిఐ అధికారి గిరీష్, వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండి ఫసియోద్దీన్ (ముక్రమ్), అసిస్టెంట్ సెక్రటరీ వెంకటరెడ్డి, యూడిసి కాసిం, బలేంల గ్రామ మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మిల్లు యాజమాన్యాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుండి జూనియర్ ఇంటర్మీడియట్ లోను ప్రాక్టికల్స్



**హైదరాబాద్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుండి నిర్వహించేందుకు పచ్చ జెండా ఊపింది. ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలు సిద్ధం అయ్యేందుకు వీలుగా పరీక్షల షెడ్యూల్లో మార్పులు చేశారని తెలిపారు. గతం కంటే ముందుగానే పరీక్షల నిర్వహణకు నిర్ణయించారు. ఇక ఇంటర్ ఫస్టియర్ లో కూడా ప్రాక్టికల్స్ నిర్వహణపై కీలక నిర్ణయం జరిగింది. ఇంటర్ పరీక్షల షెడ్యూల్ గత ఏడాది మార్చి ఐదున మొదలై 25న ముగిశాయి. అయితే ఈ విద్యా సంవత్సరంలో మాత్రం ఫిబ్రవరి 25 నుండి ప్రథమ, 26 నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇక ప్రాక్టికల్ పరీక్షలు జనార్ వరి ఆఖరిలో ప్రారంభించి, ఫిబ్రవరి మొదటి వారంలో పూర్తి చేయనున్నారు. ఈ పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతలలో నిర్వహించనున్నారు. పరీక్షలు ముందుగా నిర్వహిస్తే సెకండ్ ఇయర్ విద్యార్థులు ఎంసెట్, ఐఐటీ లాంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మరింత సమయం విద్యార్థులకు లభించనుంది. ఈసారి ప్రాక్టికల్ పరీక్షలకు ఒక్కో విద్యార్థికి 30 చొప్పున వసూలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈసారి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రైవేటు కళాశాలలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థి నుండి రికగ్నైజేషన్ ఫీజు 220, గ్రీన్ ఫండ్ ఫీజు 15 చొప్పున వసూలు చేయాలని ఇంటర్ విద్యా కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు కేవలం రెండో సంవత్సరంలోనే ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తుండగా, వచ్చే సంవత్సరం ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ ఉంటాయని తెలిపారు. ఈ మేరకు ఇంటర్ సంస్కరణలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంగీకారం తెలిపారు. ఇకనుంచి సంస్కృతం, తెలుగు, గణితం తదితర అన్ని సబ్జెక్టులలో ఇంటర్నల్ మార్కులు ఇచ్చేలా నిర్ణయించారు. ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు కూడా అంతర్గత మార్కులు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్లో నూతనంగా ఏసీ ఈ అనే గ్రూపును ప్రవేశపెట్టనున్నారు. దీనిలో ఎకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులతో కొత్త గ్రూపును అందుబాటులోకి తేనున్నారు. మేరకు మార్కులకు రంగం సిద్ధమైంది.....

## జర్నలిస్టుల సంక్షేమం కోసమే (టీఎస్ జెఏ) పోరాడుతుంది

రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



**సూర్యాపేట, అక్టోబర్ 24,(అఖండ బూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసమే టీఎస్ పోరాడుతుందని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ లో నూతనంగా చేరిన వారికి సభ్యత్వం అందించిన అనంతరం ఆయన మాట్లాడారు.వర్కింగ్ జర్నలిస్టులు అందరూ యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగాతమ సమస్య ల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్ సూర్యాపేట నియోజకవర్గ సలహాదారులు బచ్చలకూరి వెంకన్న నాయకులు దేశ గాని వెంకట్ గౌడ్ యా తాకుల మధుసూదన్ చందుపట్ల శ్రీకాంత్ చివేముల మండల అధ్యక్షుడు కుంచం రాంబాబు నూతనంగా అసోసియేషన్ లో చేరిన ఎంఏ అజీజ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....







**మోటకొండూర్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలంలోని చాడ గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు కొత్తోజూ వనజ రవి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన యటా పొట్టేలు, పట్టు బట్టలను అందజేశారు. నూతన గృహ ప్రవేశం చేసినందుకు వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు......

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన : తెరట్టుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం



**చందూర్/గట్టుప్పల్ అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** చందూరు మండలం గుండ్రపల్లి గ్రామ నివాసి కురుపాటి నగేష్ అకాల మరణం చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు-ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ ద్వారా తెలుసుకున్న తెరట్టుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ వీరమల్ల శ్రీశైలం,కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి మానవతా హృదయంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. నామని జగన్నాథం,నామని గోపాల్,చలమల వెంకటరమణారెడ్డి, దండు యాదగిరి రెడ్డి, కంచికట్ల సంపత్ ముందు భవిష్యత్తులో ఆ కుటుంబంలోని పిల్లల చదువుకై ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుపాటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుపాటి నరేష్,ఎలవర్తి సిద్ధు,నక్క మహేందర్, కురుపాటి నాగేష్, కురుపాటి కృష్ణ,బుషిపాక చిన్న అంజయ్య, కురుపాటి వెంకన్న, ఎలవర్తి యాదయ్య.. తదితరులు పాల్గొన్నారు..

## అప్పుల ఊబిలో తెలుగు రాష్ట్రాల ప్రజలు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆర్థికంగా క్షీణించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, ప్రభుత్వాల నిర్లక్ష్యం మాత్రం కొనసాగుతూనే ఉంది. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2020%-%21 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో 43.7% కుటుంబాలు, తెలంగాణలో 37.2% కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయినట్లు తేలింది. అంటే ప్రతి రెండింట్లో ఒక కుటుంబం అప్పుల భారంతో నలుగుతున్నదన్న మాట. ఇది ప్రజల ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువవుతున్న సంకేతం. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, వ్యవసాయంలో నష్టాలు, విద్యా%-%ఆరోగ్య రంగాల్లో అధిక వ్యయాలు ు ఇవన్నీ సాధారణ కుటుంబాలను అప్పుల పాలవుతున్న దుస్థితికి నెట్టేశాయి. కానీ ప్రజల కష్టాలు తగ్గించే దిశగా ఏ చర్యలూ కనిపించడంలేదు.రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం పేరిట పెద్ద పెద్ద హామీలు ఇస్తున్నా, వాటి ఫలితం ప్రజల జీవితాల్లో కనిపించడం లేదు. ప్రజల జీవనోపాధి స్థిరపడకపోతే, అప్పుల ఊబి నుంచి బయటపడే మార్గం లేదు. నిజమైన అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలు కాదు ప్రజల ఆర్థిక స్వావలంబన, భరోసా కలిగిన జీవితం.ప్రభుత్వాలు తక్షణమే ఈ గణాంకాలను హెచ్చరికగా తీసుకోవాలి.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎంపీ చామల....



**భువనగిరి అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీ నగర్ (30, 31 వార్డులు) లకు చెందిన మహమ్మద్ జహీర్ కుమారుడు అమీరుద్దీన్, మహమ్మద్ రుక్నోద్దీన్ కుమారుడు రఫీ ఉద్దీన్ నిట్ లో మెరుగైన ర్యాంకులు సాధించి, ఉచిత ఎంబిబిఎస్ సీటు పొందిన విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం నాడు విద్యార్థులను శాలువాలతో సన్మానించి, పుస్తకాలను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో మంచి ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అజహార్, డాక్టర్ మహమ్మద్ సైఫ్, నిహాల్, తదితరులు పాల్గొన్నారు....

## అప్పుల బారిన పడి రైతు ఆత్మహత్య..!

వెల్దుర్తి మండలంలో విషాద ఘటన







**ఎల్బండ, అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలం ఎల్బండ గ్రామంలో జరిగిన విషాద ఘటన గ్రామాన్ని షాక్‌కు గురి చేసింది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బారిన పడి ఒక రైతు ప్రాణం తీసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానిక సమాచారం మేరకు ు గ్రామానికి చెందిన బోయ కేసన్న (60) అనే రైతు మూడున్నర ఎకరాలలో మామిడి తోట, పత్తి పంట సాగు చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా పంటలు దెబ్బతిన్న కారణంగా తీవ్ర అప్పుల బాధలో ఉన్నాడు. రోజురోజుకీ పెరుగుతున్న అప్పులు, ఆదాయం లేకపోవడంతో మానసికంగా కలత చెంది గురువారం ఉదయం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పంటలు సక్రమంగా రాకపోవడంతో దాదాపు 16 లక్షల వరకు అప్పుడు చేసి ఎలా తీర్చాలో దిక్కుతోచని పరిస్థితులలో గ్రామ చివరలో నాగులకట్ట సమీపంలోని బండమీద పురుగుల మందు సేవించి పడిపోయిన కేసన్నను గ్రామస్తులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. భార్య ఎల్లమ్మ సహాయంతో అతన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, చికిత్స ఫలించక శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మృతుడికి భార్య ఎల్లమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబం కన్నీటి మునిగింది. "అప్పుల భారంతోనే ప్రాణాలు తీసుకున్నాడు, ప్రభుత్వమే ఆదుకోవాలి" అని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. భార్య ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఐలయ్య....



**మోటకొండూర్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు మండలంలోని కాటేపల్లి, ముత్తిరెడ్డి గూడెం గ్రామలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.అనంతరం ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్గౌడ్, పాలకవర్గ సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## వాహనాలు తనకి చేస్తున్న పోలీస్





**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు తనిఖీలు నిర్వహించిన భీంగల్ పోలీస్ శాఖ వాహనాల తనిఖీలు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని ఏదైనా ప్రమాదం జరిగితే వాహనాలు ఇచ్చిన వాళ్లపై కేసు నమోదు చేయబడుతుందని భీంగల్ ఎస్ఐ సందీప్ తెలిపారు వాహనాల తనిఖీలు డ్రింకింగ్ డ్రై మద్యం తాగి వాహనాలు నడిపిన కేసు పెట్టి జైలుకి పంపడం జరుగుతుందని వాహనాలు నడిపినప్పుడు మద్యం తాగి వాహనాలు నడపద్దని భీంగల్ ఎస్సై ప్రజలకు కోరారు మద్యం కంటే ప్రాణాలు ముఖ్యమని అది గమనించి వాహనాలు నడపాలని సూచించారు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి వెళ్లాలని వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంబడి ఉంచుకోవాలని వాహనదారు ఒక లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని భీంగల్ ఎస్సై కే సందీప్ చెప్పడం జరిగింది పత్రాలు లైసెన్స్ లేని వాహనాలకు సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు మైనర్ పిల్లలతో యాక్సిడెంట్లు అవుతున్నాయని ఇది గమనించి 18 సంవత్సరాలు కంటే చిన్న వయసులో ఉన్న వాళ్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే వాహనదారులపై కేసు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు ఈ తనిఖీలు భీమ్గల్ పోలీస్ శాఖ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు

## ధాన్యం కోనుగులు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్





**యాదగిరిగుట్ట అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రైతులు పండించిన ప్రతి చివరి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని గౌరయిపల్లి, మాసాయిపేట, సైదాపూర్ ,మల్లాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా, రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తహసిల్దార్ డి గణేష్ నాయక్, తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, తాజా మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్ గౌడ్, శిఖ ఉపేందర్ గౌడ్, దుంబాల వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ చామల....



**భువనగిరి అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ కుమారుని వివాహం శుక్రవారం నాడు హైదరాబాదులోని పివిఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో 58 మంది....

**హైదరాబాద్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 81 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 23 మంది ఉపసంహరించుకొని, 58 మంది అభ్యర్థులు అధికారికంగా వారిలో ఉన్నారు. కాసేపట్లోనే ఎన్నికల సంఘం అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించనుంది....

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య




**ఆలేరు అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి సతీమణి లక్ష్మి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం నాడు పాండరి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఐల వినోద్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయన వినోద్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండర్ చైర్మన్ మోగులగాని మల్లేశం, ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, యువజన విభాగం మండల అధ్యక్షులు ఐల కృష్ణ, మదనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సుంచు మహేందర్, మాజీ ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఐలయ్య....





**బొమ్మలరామారం అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం మాతృమూర్తి సింగిర్తి కళావతి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హుటాహుటిన మల్లేశం నివాసానికి వెళ్లి ఆయన మాతృమూర్తి కళావతి పార్థివ దేహం పై పూలమాలలు శ్రీనివాసులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## కేఎం రెస్టారెంట్, బంకెట్ హాల్ను ప్రారంభించిన ప్రభుత్వ విప్





**యాదగిరిగుట్ట అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేఎం రెస్టారెంట్ అండ్ బంకేట్ హాల్ ను శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మందనలు పొంది, వ్యాపారంలో అభివృద్ధి చెందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నిర్వాహకులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## భూభారతితో కూడా పేదల భూ సమస్యలు పరిష్కారం కావడం లేదు....




తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహా....

**భువనగిరి అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో కూడా పేదలు, దళితులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందలేదని, సమస్యలు పరిష్కారం కాలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ ఆరోపించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు, వివిధ ప్రభుత్వ అవసరాల పేరుతో లాక్కున్నారని ఆరోపించారు. అనేక సమస్యలను సృష్టించి, పట్టాదార్ పాస్ పుస్తకాలను రద్దుచేసి, నూతన పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇవ్వకుండా, పేదలను నానా ఇబ్బందులకు పెట్టారని ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని రద్దుచేసి, నూతన చట్టాన్ని తీసుకువచ్చి, పేదల భూ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చారు కానీ పేదలకు మాత్రం ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. పెద్ద ఎత్తున గ్రామ రెవిన్యూ సభలు పెట్టి, దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రభుత్వం పేదలు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని నిలదీశారు. నాడు ప్రభుత్వాలు భూ పంపిణీ నిషేధం పెడితే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే భువనగిరి జిల్లాలోని కొనసాగుతున్న ఐదు మండలాలు, మూడు పట్టణాలలో భూ పంపిణీ నిషేధం ఎత్తివేస్తామన్న హామీని ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పాలకుల హామీలు ఎన్నికల హామీలు తప్ప పేదల సంక్షేమం కాదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ప్రజల ఆర్థిక పరిస్థితిని మార్పు తీసుకువచ్చేందుకు, ఆత్మగౌరవంతో జీవించేందుకు భూమి అత్యంత కీలకము అని, వెంటనే జిల్లాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి, పేదల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలను సాధించేందుకు నవంబర్ 1 నుండి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సర్వేలు, సదస్సులు నిర్వహించి, పట్టాదారుకు వాస్తు సకాల కోసం ప్రభుత్వం పై పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, సహాయ కార్యదర్శిలు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, జిల్లా నాయకులు సిలువేరు ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, గాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు....

## మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు




**యాదగిరిగుట్ట అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు, వినతులకు స్పందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం నాడు గ్రామంలో పర్యటించి, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తమ వినతికి స్పందించి, గ్రామంలో పర్యటించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడాన్ని బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ స్వాగతించారు. సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పలు సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులుగా తాము ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. తమపై ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన భయపడేది లేదని స్పష్టం చేశారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం లేకుండా పోవడానికి కాంగ్రెస్ నాయకులు కారణమని ఆరోపించారు. జిల్లా మెడికల్ కళాశాల ఇతర ప్రాంతానికి వెళ్లడానికి, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనూ గ్రామానికి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో ప్రశ్నించే నాయకుల లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఇండ్ల ప్రసాద్, నాయకులు ఓరుగంటి శ్రీధర్ చారి, గుల్లేని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ....




**చౌటుప్పల్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామంలో గల కెఆర్పి గార్డెన్స్ లో శుక్రవారం నాడు శ్రీశైలం యాదవ్ వివాహం రేణుకతో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఖుత్బుల్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ దేవుని,పర్వతాలు యాదవ్ మనవడు, మనవరాళ్లు శివాని, శశి వరుణ్ యాదవ్, కీర్తిలకు నూతన దోతీ, పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల, చిన్నారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తిను బండారాల వర్తక కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు.



**ఆలేరు అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పలు తినుబండారాల వర్తక కేంద్రాలలో శుక్రవారం నాడు మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వర్తక కేంద్రాల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సంస్థలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. నిబంధనలను పాటించని వర్తక కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు....

## పేకాట రాయుళ్ల కోసం జల్లెడ పడుతున్న పోలీసులు



**కాత్రేనికోర అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోన మండలంలోని పేకాట స్థావరాలు ఏమైనా ఉన్నాయా అన్న విషయమై కాత్రేనికోన పోలీసులు జల్లెడ పడుతున్నారు. మండల కేంద్రమైన కాత్రేనికోనలోని పెద్ద ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో ఒక ఇంటిలో పేకాటలో నడుస్తున్నాయి అన్న సమాచారం మేరకు శుక్రవారం కాత్రేనికోన ఎస్సై అవినాష్,సిబ్బంది తనిఖీలు చేపట్టారు. విషయం ముందుగానే తెలుసుకున్న పేకాటరాయిళ్లు అక్కడినుంచి ఉడయించారు. మండలంలో ఎవరైనా పేకాట తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రమాధవశాత్తు కాలు జారీ వ్యక్తి మృతి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రమాదవశాత్తూ ఒక వ్యక్తి కాలు జారీ చాపరాయి పై పడి మృతి చెందినట్టు మంప ఎస్ ఐ శంకరరావు తెలిపారు. ఈ మేరకు ఎస్ ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరు మండలం శివారు అర్. దొడ్డవరం గ్రామానికి చెందిన మొట్టడం శ్రీనివాసరావు (50) అనే వ్యక్తి రోజు తన పొలంలోకి వెళ్లి వచ్చే విధంగానే ఈ నెల 23 రాత్రి తన సొంత పొలంలోకి కాపలా కోసం వెళ్లి తిరిగి శుక్రవారం ఉదయాన్నే ఇంటికి వచ్చే క్రమంలో మార్గ మధ్యంలో ఉన్న చాపరాయి పై నుంచి వస్తుండగా రాయి నాచు పట్టి ఉండటంతో శ్రీనివాసరావు కాలు జారీ వెల్లకిలా ప్రమాదవశాత్తు జారీ పడి తలకు, వెన్నెముక కు బలమైన గాయం అయినట్టు గుర్తించినట్టు ఎస్ ఐ ఎస్ ఐ శంకరరావు తెలిపారు. దీంతో కొన ఊపిరితో ఉన్న అతనిని వైద్య నిమిత్తం వై రామావరం ప్రభుత్వ హాస్పటల్ కు తరలించగా పరీక్షించిన వైద్యులు గాయపడిన వ్యక్తి మార్గమధ్యంలోనే మృతి చెందినట్టు ధృవీకరించినట్టు ఎస్ ఐ తెలిపారు. అతని మృతి పట్ల ఎటువంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపినట్టు ఎస్ ఐ తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి చట్టపరమైన విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్ ఐ శంకరరావు తెలిపారు.

## స్వదేశీ ఉత్పత్తులను వినియోగిద్దాం బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు





**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడదామని బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర త్రిక డైరెక్టర్ కూడా కృష్ణారావు పిలుపునిచ్చారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన భవన్ లో నిర్వహించిన పార్టీ మండల పదాధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ పథక ముఖ్యోద్దేశాన్ని వివరించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం వల్ల దేశీయంగా కంపెనీలు అభివృద్ధి చెందడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల్ని కొనుగోలు చేయాలని సూచిస్తూ స్వదేశీ వస్తువులు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు విదేశీ వస్తువులు వాడకం వల్ల జరిగే నష్టం కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే ప్రధాన నరేంద్ర మోడీ నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు విధానం వల్ల పేద మధ్యతరగతి సామాన్య కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మధ్యతరగతి కుటుంబీకులు వారే ఎన్నో రకాల వస్తువులు ధరలు గణనీయంగా తగ్గడం వల్ల ఆయా కుటుంబాలకు మేలు చేకూరుతుందని వివరించారు. నూతన జీఎస్టీ అమలు వల్ల ప్రజలకు జరిగే మేలును గ్రామస్థాయి నుండి వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా పార్టీ బలోపేతానికి, పథకం వల్ల ప్రజలకు మేలు చేకూరే విధంగా వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసే విధంగా చైతన్య పరచాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగతల్లి, గిరిజన మోర్చా అల్లూరు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా అధ్యక్ష ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, చక్రరావు మండల ప్రధాన కార్యదర్శులు పద్మరాజు, సన్యాసిరావు, పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రరావు, వెంకటేశ్వరరావు, డివిడి ప్రసాద్ తదితర పలువురు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





**చింతూరు డివిజన్ న్యూస్ యర్రం కాశి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని చింతూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు లైంగిక వేధింపులనుండి మహిళల, పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ పి రమేష్ మాట్లాడుతూ పోలీసుల సేవ పై అవగాహన కల్పించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం యొక్క విశిష్టత అధికారులు విద్యార్థులకు ఈ దినోత్సవం గురించి వివరిస్తూ వారి యొక్క త్యాగాన్ని స్మరించుకోవడం విధి నిర్వహణలో, దేశ అంతర్గత భద్రతను కాపాడటంలో తమ ప్రాణాలను అర్పించిన వేలాది మంది అమర పోలీసుల త్యాగాలను ప్రతి ఏటా అక్టోబర్ 21న (ఆ వారంలో) స్మరించుకుంటామన్నారు పోలీసు వారి సేవలు %-% శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ వ్యవస్థ సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవలను అధికారులు వివరించారు శాంతి భద్రతలు పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని. ప్రజలు నిశ్చింతగా జీవించడానికి అవసరమైన శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలు శ్రమిస్తారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112 ద్వారా ఎటువంటి ఆపద వచ్చినా, అందరికంటే ముందు స్పందించి ప్రజలకు సహాయం అందించేవారు పోలీసులేనన్నారు. నేర నియంత్రణ దొంగతనాలు, మోసాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను నియంత్రిస్తూ, నిందితులను చట్టం ముందు నిలబెడతారన్నారు. ప్రజా మిత్రులు రోడ్డు ప్రమాదాలు, వరదలు, అగ్ని ప్రమాదాల వంటి విపత్తుల సమయంలో పోలీసులు ముందండి నడిచి ప్రజలకు ఆసరాగా ఉంటారని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దేశభక్తి, పోలీసుల పట్ల గౌరవం పెరగాలని చింతూరు యస్ ఐ సురేష్ కుమార్ తెలిపారు.

# ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ ఘోర వైఫల్యం....

## ప్రభుత్వ విప్ బీర్ల ఆరోపణ....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని, ఆరునెలలు నిద్రపోయినట్లుగా కేసీఆర్ రాజకీయం ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కాలు బయట పెట్టకుండా, చెట్టుకు హాయిగా కుర్చీ వేసుకొని, నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి పైన పడి ఏడుస్తున్నడన్నారని ఆరోపించారు. కనీసం పార్టీ కార్యాలయానికి సైతం రాకుండా నాయకులనే ఫామ్ హౌస్ కు పిలిపించుకుంటున్నడంటేనే ఆయనకు పార్టీ మీద ఉన్న గౌరవం ఏమిటో తెలిసిపోతుందని చలోతులు విసిరారు. అధికారం ఉన్నప్పుడు ఫామ్ హౌస్ , పోయాక కూడా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. రోజుకు 18 గంటలు పనిచేసే ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు పని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయమని కేసీఆర్ ఎందుకు అంటున్నాడు ఆయనకే తెలియదని అన్నారు. ప్రజలకు దూరంగా ఉండే పార్టీ అధ్యక్షుని అభ్యర్థి ఎలా గెలుస్తారు అని ప్రశ్నించారు. ముందు అసలు మీకు డిపాజిట్ వస్తుందో రాదో చూసుకోవాలని సలహా ఇచ్చారు. బీఆర్ఎస్ ను గెలిపించడానికి కేసీఆర్ ఒక్క కారణం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణను నాశనం చేశావనే ఓడించి నిన్ను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారని ఆరోపించారు. ఇంకా ఏ మోహం పెట్టుకుని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతున్నారో చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ రౌడీ షీటర్ కు టికెట్ ఇచ్చిందని కేసీఆర్ అనటం బాధాకరమన్నారు. ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీషీటర్ అని కేసీఆర్ అవమానించాడని ఆరోపించారు. బీసీలను రౌడీలుగా చూపించడానికి కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీలు అంటే అంత చులకనగా కేసీఆర్ కు కనిపిస్తున్నారా అని నిలదీశారు. బడుగు బలహీన వర్గాలను కించే పర్చేలా మాట్లాడుతున్న కేసీఆర్, కేటీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని బీసీలకు పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ పైన రౌడీ షీట్ ఉందా అని ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ నేతలను నిలదీశారు. ఎన్ని కేసులు ఉన్నాయో కేసీఆర్ చూపించాలని డిమాండ్ చేశారు. అయ్య కేసీఆర్ ఏమో కాంగ్రెస్ అభ్యర్థి రౌడీ షీటర్ అంటాడు, కొడుకేమో సల్మాన్ ఖాన్ అనే రౌడీ షీటర్ కు కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటూ ద్వంద విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. సల్మాన్ ఖాన్ అనే వాడిపైన 32 కేసులు ఉన్నాయని చెప్పారు. కేటీఆర్ కు నైతిక విలువలు ఉంటే ఎలా తమ పార్టీలో రౌడీ షిటర్లను చేర్చుకుంటారని నిలదీశారు. కేటీఆర్, కేసీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతుంటే బీఆర్ఎస్ లోని బీసీ నాయకులు ఎందుకు నోరు తెరవడం లేదని అన్నారు. శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మధుసుదనాచారి లాంటివారు నోరు మెదప పోవడం బీసీ సమాజానికి తీరని నష్టం అని చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం అహంకారాన్ని, బీసీ వ్యతిరేక చర్యలను బడుగులు బలహీన వర్గాలు గుర్తుపెట్టుకుని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.....

## ఎల్లారెడ్డి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి: స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డిలోని లిఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి) ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో, అధ్యాపకులతో మాట్లాడి, అందిస్తున్న విద్యా ప్రమాణాలు శిక్షణా సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ. గత ఐటిఐ కళాశాలను ఆధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చి, రూ.70 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేసినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు" తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డిలో ఏ టి సి స్థాపనకు సహకరించిన టాటా గ్రూప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. "ఈ సెంటర్ ద్వారా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించే అవకాశం లభిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక కోర్సులు ప్రారంభించి, ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతాం" అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంట మహేశ్వర గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గొంగిడి....





**యాదగిరిగుట్ట అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కంఠమహేశ్వర (కే యం) గ్రాండ్ హోటల్ ను శుక్రవారం నాడు బిఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. హోటల్లో ప్రత్యేక పూజలు చేసి, నిర్వాహకులు మిట్ట అరుణ్ గౌడ్, లక్ష్మణ్ రెడ్డి, గడ్డమీది వేణు, పాండురాజు ప్రసాదులకు అభినందనలు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు పొంది వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## గర్భిణీ స్త్రీ కి సకాలంలో ఏబి నెగిటివ్ రక్తాన్ని అందజేసిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్...

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మానస గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి సకాలంలో ఏపీ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఏబీ నెగిటివ్ రక్తం చాలా తక్కువ మందిలో మాత్రమే ఉంటుందని ఈ రక్తం కావలసి వచ్చినప్పుడు సకాలంలో దొరకక ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు వచ్చిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు అభినందనలు తెలియజేశారు.రక్త దాతలు మానవత్వానికి ప్రతీకలని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఎంతోమంది రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పెద్దగోని రమేష్ గౌడ్..!!



**చౌటుప్పల్ అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పెద్దగోని రమేష్ గౌడ్ మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్ ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించిన జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి గారు.పెద్దగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు స్థానిక నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్....



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పాటిఫై ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు..

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..!!



**అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తల్లి ,తండ్రి,సోదరుడిని కోల్పోయి అనాథగా మిగిలిపోయిన మాడుగుల పల్లి మండలం ,ఆగమోత్కూరుకు చెందిన బాలిక నిత్యకు అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి మండల కార్యాలయంలో చేపట్టిన ఆధునికీకరణ పనుల పరిశీలన నిమిత్తం వేముల పెల్లికి వచ్చారు,కాగా మాడుగుల పల్లి మండలం ఆగమోత్కూరుకు చెందిన తండ్రి, కొడుకులు పున్న సాంబయ్య ,శివమణిలు గణేష్ నిమజ్జనం సందర్భంగా వేములపల్లి వద్ద ఉన్న కాలువలోకి దిగి ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతు కాగా,ఇదివరకే తల్లిని కోల్పోయిన చిన్నారి నిత్య తండ్రి, సోదరున్ని కూడా కోల్పోవడంతో అనాథగా మిగిలిపోయింది.విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ చిన్నారి నిత్యకు అండగా నిలిచే క్రమంలో భాగంగా వేములపల్లి తహసిల్దార్ కార్యాలయంలో నిత్యకు 5 లక్షల రూపాయల చెక్కును అందించి ధైర్యం చెప్పారు. ధైర్యంగా ఉండాలని,బాగా చదువుకోవాలని అన్నారు...

## ఏలేరు వరదలపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా ఏలేరు జలాశయం నిండుకుండలా మారిందని రోజు 2100 క్యూసిక్కులు నీరు దిగువ ప్రాంతానికి వదలడం జరుగుతుందని అదే 2500 క్యూసెక్కుల నీరు కిందకు వదిలితే కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, భూపాలపట్నం, రాజుపాలెం గ్రామాల కు ముంపు వాటిల్లే ప్రమాదం ఉందని కాబట్టి ఈ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా ముందు మనం చేపట్టిన బ్రిడ్జి పనులు ముంపు నివారించే పనులు మళ్లీ చేపట్టుకుని ఎత్తైన ప్రాంతాలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా కూడా ఎమ్మార్వో గ్రామాల్లో దండోరా కూడా వేయించాలని కోరడం జరిగిందని కాబట్టి ఏలేరు పరివాహక గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నానని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

## రెండు బైకులు ఢీకొనగా ఒక వ్యక్తి మృతి చెందాడు





**జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ములగపూడి బే న్న వరం గ్రామపంచాయతీ శివారు మార్కండేయ స్వామి వారి ఆలయం వద్ద రెండు బైకులు శుక్రవారం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు వివరాల్లోకి వెళితే గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన అమరాన చిన్నబ్బాయి వయసు 60 సంవత్సరాలు గల అస్సామీ నాగుల చవితి పండగ సందర్భంగా కుమార్తె ఇంటికి తుని దగ్గర ఉన్న యలం పేట వెళుతుండగా మార్గం మధ్యలో తాండవ జంక్షన్ నుండి వస్తున్న మోటార్ సైకిల్ ని ఢీకొట్టడంతో రోడ్డు మీద పడి రక్త గాయాలతో ఉండగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతుడు చనిపోయాడు మృతునికి కుమార్తె తప్ప ఎవరూ లేరు తమ్ముడు కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచినామా నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ గిరి తెలిపారు

## భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**చిలకలూరిపేట అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలకసంఘ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని తక్షణ సహాయక చర్యల కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు,మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా చెట్లు కూలిపోవడం, భవనాలు పడిపోవడం లేదా ఇళ్లలోకి నీరు చేరడం వంటి పరిస్థితులు ఏర్పడినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నంబర్ 08647-253994 కు సమాచారం అందించవలసిందిగా ఆయన సూచించారు.మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కమిషనర్ తెలిపారు.

## బంద్ ప్రశాంతం

**జి.మాడుగుల అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మావోయిస్టులు పిలుపునిచిన భారత బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. బంద్ నేపథ్యంలో మండలంలో బసు సర్వీసులు రద్దు చేశారు. దుకాణాలు తెరుచుకున్నాయి. బంద్ కారణంగా ఎక్కడ ఎలాంటి అవనచ నీయ ఘటనలు చోటు చేసుకో కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు యధావిధిగా కొనసాగాయి. ప్రైవేట్ వాహనాలు సైతం తిరిగాయి. మండలంలో శుక్రవారం బంద్ ప్రశాంతం గా ముగిసింది

## కర్నూలు బస్సు దుర్ఘటన అత్యంత విషాదకరం : మాజీమంత్రి ప్రత్తిపాటి

### మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను





**చిలకలూరిపేట అక్టోబర్ 24 (అఖండభూమి న్యూస్):** కర్నూలు జిల్లా చిన్నటేకూరు బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం. ప్రైవేట్ బస్సును బైక్ ఢీకొన్న ఘటనలో 20 మందికి పైగా సజీవదహనం అయ్యారన్న వార్తతో దిగ్భ్రాంతికి గురయ్యాను. ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను.మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, మితిమీరిన వేగం పనికిరాదని ఈ ఘటనతో మరోసారి రుజువైంది. తమ వారిని కోల్పోయిన కుటుంబాల దయనీయ పరిస్థితి చూస్తే మనసు తరుక్కుపోతోంది. దుర్ఘటనపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపించి, ప్రమాదానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి.అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి అడ్లూరి పై అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన : కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..!!



**కనగలు మండలం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు శుక్రవారం నల్లగొండ గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య మాట్లాడుతు నిన్న గౌరవ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ గారు నువ్వు చేసిన వ్యాఖ్యలు తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు నువ్వు దళితువై ఒక దళిత మంత్రిని ఆహ్వామానకారంగా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నాం మీ టిఆర్ఎస్ పార్టీలో ఒక దళితున్ని మంత్రి పదవి కూడా ఇవ్వని మీ పార్టీ ఈరోజు మీరు కూడా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం ప్రజలు అర్హించరు మి జూట మాటలు బంద్ చెయ్ లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయనిఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు రెడ్డప్పంగా విజయ్,సైదులు,మర్రి సతీష్,నోముల నరసింహ,చెన్నుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మరి సైదులు పాల్గొన్నారు...

## మల్లేశం కు వివాహ పత్రికను అందజేసిన గొంగిడి దంపతులు



**ఆలేరు అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేష్ ను శుక్రవారం నాడు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం తమ కుమార్తె వివాహనికి ఆహ్వానించి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందజేశారు....

అఖండ భూమి

శనివారం 25-10-2025

# బస్సు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించిన ప్రభుత్వం.

**హైదరాబాద్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన బాధ్యత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. మృతుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా, క్షతగాత్రుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. క్షతగాత్రులకు అదనంగా అవసరమైన వైద్య సదుపాయాలు అందించేందుకు కూడా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది....

# చండూరు భూతరాజు రామయ్య దాతృత్వం మరవనిది



**చుండూరు అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** చండూరు పట్టణ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రికి 2 ఎకరాల భూమిని దానం ఇచ్చిన భూతరాజు రామయ్య 44వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామయ్య కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.భూతరాజు మురళి మాట్లాడుతూ..పేద,బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యం అందాలని ఆకాంక్షించారు.ఆరోజు మతాత రామయ్య ఆసుపత్రి స్థలానికి సహకరించారని తెలిపారు. ఆసుపత్రి ఉన్నత కాలం ఆయన పేరు చిరస్మరణీయంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాస రాజు,వెంకటేశం,యాదయ్య , రమేష్ ,హేహన్ష్ , రామకృష్ణ ,సునీత స్రవంతి %ూచీమీా%,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి సంతకాలు సేకరణ,వైఎస్ఆర్ ప్రజా ఉద్యమం గోడపత్రిక ఆవిష్కరణ



**యర్రగొండపాలెం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 28వ తేదీన తలపెట్టిన కోటి సంతకాలు సేకరణ,వైఎస్ఆర్ ప్రజా ఉద్యమం కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం వైసీపీ నాయకులు వైఎస్ఆర్ ప్రజా ఉద్యమం గోడపత్రికలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైసీపీ హయాంలో జగన్ మోహన్ రెడ్డి పేద,మధ్యతరగతి ప్రజలు, విద్యార్థుల కోసం వందల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తే,కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలని కుట్ర పన్నుతుందని విమర్శించారు.ప్రైవేటీకరణను అపకపోతే జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి,ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్,జట్ప్ టిసి చేదూరి విజయ్ బాస్కర్, సర్పంచులు అరుణ బాయి,పిలిఫ్,మండల కన్వీనర్లు ముసలారెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు,కృష్ణారెడ్డి,వైస్ ఎంపిపి లింగంగుంట్ల రాములు,నాయకులు కందురి కాశీ విశ్వనాథ్,జెబిల్,సింగ ప్రసాద్,వెంకటేశ్వర రెడ్డి,కోటిరెడ్డి,రాములు నాయక్,గురు ప్రసాద్,రోసి రెడ్డి,రాంబాబు,మహిళ నాయకులు ఉడుముల అరుణ,పల్లె సరళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం...ఇద్దరిపై అరెస్ట్

ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు



**యర్రగొండపాలెం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో యర్రగొండపాలెం పట్టణంలో,త్రిపురాంతకం మండలం కేశినేనిపల్లి గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నరానే సమాచారంతో ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు.ఆ రెండు గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒకరి వద్ద 10,మరొక వ్యక్తి దగ్గర 10 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని,ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించిన,అక్రమ మద్యం సరఫరా చేసిన,బెల్టు షాపులు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తు పనులు త్వరితగతిన మొదలు పెట్టాలి. శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్




**యానం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం లోపలుచోట్ల రహదారుల మరమ్మత్తు పనులకు టెండర్లు పూర్తయ్యి పనులకు ఉత్తర్వులు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకూ పనులు మొదలు పెట్టకపోవడంపై గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం అంకిత్ కుమార్ ను కలిసి పలు అభివృద్ధి పనుల పై గొల్లపల్లి మాట్లాడారు . పట్టణంలో పలుచోట్ల రహదారులు గోతులతో నిండియున్నాయని టెండర్లు అనంతరం పనులకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగాయని ఇప్పటివరకూ పనులు ప్రారంభం కాకపోవడంతో కురుస్తున్న భారీవర్షాలకు రోడ్లన్నీ మరింతగా గుంతల మయంఅయ్యాయని, ఆ గుంతలవల్ల వాహనదారులు- పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని, వర్షం లేనప్పుడు పనులు మొదలుపెడితే పనులు పూర్తయ్యేవని,రోడ్లు పాడైపోవడంతో జరిగే రోడ్డు ప్రమాదాలకు అధికారులు- సంబంధింత కాంట్రాక్టర్ బాధ్యత వహించాల్సివుంటుందని,సంబంధిత కాంట్రాక్టర్ టి.ఎస్ రాజేశ్వరరావు పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గొల్లపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు...అలాగే గోదావరిలో ఓ.ఎన్.జి. సి గ్యాస్ పైపులైను నుండి శుక్రవారం మళ్లీ గ్యాస్ లీకేజీ అవుతున్న నేపథ్యంలో ఈ ఘటనపై ఓ.ఎన్.జి.సి అధికారులతో మాట్లాడానని ఎమ్మెల్యే అశోక్ తెలిపారు...

# ప్రాణాలు ప్రాణంగా పెట్టి వాగు దాటాల్సిందే..?

ఒనుకొండ,నేలపాలెం గ్రామస్తులు ఎక్కడికి వెళ్లాలన్నా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వెళ్ళవలసిందే...

గడ్డ దాటితే తప్ప తిండి దొరకని పరిస్థితి



**అల్లూరి జిల్లా అనంతగిరి మండలం అక్టోబర్ 24(అఖండ భూమి)** కూటమి ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా స్పందించి బ్రిడ్జి నిర్మించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు, గత కొద్ది రోజులుగా అల్పపీడన ద్రోణి ప్రభావంతో అల్లూరి జిల్లాలోని కురుస్తున్న భారీ వర్షాలకు అనంతగిరి మండలంలోని నేలపాలెం,ఒనుకొండ, గ్రామాలకు వెళ్లాలంటే పెద్దగడ్డ పొంగి పోర్లి ప్రవహిస్తుంది, అలాంటి గడ్డ దాటుకుంటూ వెళ్లాలంటే ప్రాణాలు ప్రాణంగా పెట్టి వాగు దాటి ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరికి చేరుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అయినా అధికారులు కానీ ఆ రెండు గ్రామాలకు వెళ్లే వాగుపై వంతెనతో పాటు రహదారి నిర్మించాలని ఆయా గ్రామస్తులు అధికారులకు అరకు నియోజకవర్గం ఎంపీ ఎమ్మెల్యేలు గానీ మా కష్టాలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,

# గురిజేపల్లి, బోయలపల్లి గ్రామాల్లో పంటల పరిస్థితి పరిశీలన



**యర్రగొండపాలెం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి, బోయలపల్లి గ్రామాల్లో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటికి పంపియాలని తెలిపారు. వర్షాలు ఆగిన వెంటనే 19:19:19 లేదా 13-0-45 లేదా యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారి చేయాలని తెలిపారు. వాలిపోయిన , పడిపోయిన మొక్కలను మట్టి ఎగదోసి చక్కగా నిలబెట్టాలని సూచించారు. ఈ వర్షం వలన భూమిలోని సూక్ష్మ పోషకాలు అందుబాటు లేకుండా పోతాయని కావున రైతులు సూక్ష్మ పోషకాలు మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున వారం వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. పొలంలో మీరు నిలవడం వలన ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి లేదా రిడోమిల్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి మొక్కల మొదలు పోయాలని తెలిపారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడం వలన ఆకుమచ్చ తెగులు బూజు తెగులు ఆశించే అవకాశం ఉందని ఆకుమచ్చ తెగులు నివారణకు మ్యాంకోజెబ్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని, బూజు తెగులు నివారణకు డైమితోమార్ఫ్ 1.5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కొమ్ము ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా క్యాబ్రియో టాప్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. బొప్పాయి పంటలో అధిక వర్షాల వలన ఆకులు పసుపు రంగులోకి మారడం కాండం కుళ్ళు వంటి లక్షణాలు ఉన్నట్లయితే రిడోమిల్ 2 గ్రాములు లీటర్ నీటికి లేదా ఎలైట్ రెండు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి మొక్క మొదల్లో పోయాలని తెలిపారు. అరటిలో గాలిలో అధిక తేమ శాతం వలన సిగతోక ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది కావున ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలు నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా అధికారులకు తెలియజేస్తున్నామని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఆర్బికే సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేస్తున్నామని నివేదికను పై అధికారులకు తెలియపరుస్తున్నామని తెలియజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో మిరప 25500 ఎకరాలు, బొప్పాయి 2500 ఎకరాలు, అరటి 900 ఎకరాలు మరియు ఉల్లి 540 ఎకరాలు ప్రస్తుతం ఉన్నాయని తెలిపారు. ఉల్లి పంట కోత కోసే దశలో ఉన్నది కాబట్టి పంట నష్టం ఎక్కువ గా ఉందని తెలిపారు. మిగిలిన పంటలకు అంత ప్రమాదం ఏమీ లేదని తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి 34వ లక్ష బిల్వార్చన పూజ



అధిక సంఖ్యలో పాల్గొన్న స్వాములు.





**శంఖవరం, అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరం గ్రామంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో శుక్రవారం 34వ లక్ష బిల్వార్చన మరియు పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గల స్వాములు, పరిసర గ్రామాల స్వాములు సాయంత్రం నాలుగు గంటల నుండి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో, రంగులతో, బుడగలతో అయ్యప్పస్వామిని అలంకరించి, స్వాములు కూడా అలంకరించుకొని గ్రామ పురవీధుల్లో అయ్యప్ప గీతాలు ఆలపిస్తూ పేటతుల్లు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు గ్రామ పెద్దలు, ప్రజలు, అయ్యప్ప స్వాముల సహాయ సహకారాలతో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గురుస్వామి కాకినాడ వాస్తవ్యులు శ్రీ రవి శర్మ వారిచే ప్రత్యేకంగా అలంకరించిన అయ్యప్ప స్వామి వారి వద్ద స్వాములు అందరికీ గొల్లప్రోలు వాస్తవ్యులు సిద్ద నానాజీ గురుస్వామి అయ్యప్ప స్వామి వారి పూజ గావించి పెనుపోతుల వీరబాబు, పెనుపోతుల శ్రీను స్వాములచే లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, కొత్తుం లోవరాజు, పడాల శ్రీహరి స్వాములచే పడిపూజ నిర్వహించారు. అనంతరం స్వాములకు, పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు పలహారము, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పర్వత సుభాష్, పర్వత చంటిబాబు, బైరా రామారావు, కందా శివ మరియు అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మరోతు వెంకటరమణ, పడాల శ్రీను, కొత్తుం శ్రీను, కొల్లుబోయిన భగవాన్, బొల్లు రాజా, సకిరెడ్డి ప్రభాకర్, ఎమ్ విఆర్ చౌదరి, ముత్తుం శ్రీను, సుమారు 500 మంది స్వాములు,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 80 వ స్వాతంత్ర్యం వచ్చిన గిరిజన బ్రతుకులు మారేది ఎప్పుడు

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాథం

గ్రామంలో కనీస డ్రైనేజ్ రోడ్డు పక్క ఇల్లులు సౌకర్యం లేదు..?

పాలకులు మారుతున్న అభివృద్ధి శూన్యం..?





**అల్లూరి జిల్లా అనంతగిరి పాడేరు అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అడవి భూమి సంపద మా ఆదివాసుల హక్కు ఆదానికి అంబానికి అమ్మడానికి మీరెవరు కొనడానికి వాడెవడు హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పాడేరు కలెక్టర్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించి కదం తొక్కిన ఆదివాసుల పోరాటానికి మద్దతుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, రాష్ట్ర సభ్యుడు పి అప్పల నరసయ్య, మాట్లాడుతూ రాష్ట్రంలో అల్లూరి జిల్లాలో గిరిజనుల జీవితాలకు ఏ విధమైన అభివృద్ధి పరచాలని ఉదేశం ఏ ప్రభుత్వానికి కూడా లేదు. ఆదివాసులకు గుండె కాయలంటే జీవో నెంబర్ 3 అలాగే 1/70 హక్కుల చట్టని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తొలగించడం తో దిక్కుతోచని స్థితిలో గిరిజనులు ఉండిపోయారు, అప్పటి ప్రభుత్వం పై గిరిజనులు రిహ్ లిళ్ళు, ధర్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది, గిరిజన ఎంపీ ఎమ్మెల్యేలు మౌనం వహించడంతో జీవో నెంబర్ 3 తొలగించడంతో గిరిజన ఆదివాసుల బ్రతుకులు రోడ్డున పడేసింది అప్పటిలో, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత జీవో నంబర్ 13. 51.2. పేరుతో గిరిజన ఆదివాసుల జీవితలతో ఆడుకోవడానికి కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీతో కలిసి రాష్ట్రంలో జనసేన పార్టీ, బిజెపి పార్టీ, తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని కొత్త చట్టాన్ని ఏర్పాటు చేసి గిరిజన ఆదివాసుల గ్రామాల పల్లెలు అభివృద్ధి శూన్యం చేసి హైడ్రో పవర్ ప్రాజెక్టు కొత్త పేరుతో గిరిజనుల గ్రామాలు అభివృద్ధి చేస్తామని ఆదాని అంబానీ లాంటి పెద్ద బడా బాబుల కంపెనీలతో కూటమి ప్రభుత్వము చేతులు కలిపి వారి సొంత స్వలాభం కోసం అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులను భయభ్రాంతులకు గురి చేసి ఆదివాసి గిరిజనలు సాగుబడి చేస్తున్న వారి జిరాయితి భూమిని అతను ఆ అంబానీ బడా బాబుల కంపెనీలకు కట్టబెట్టాలని కూటమి ప్రభుత్వము కుట్ర కుతంత్రాలు పన్ని ఏజెన్సీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు హైడ్రోపార్ ప్రాజెక్టును బడా బాబులకు అప్పచెప్పలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మండలాల వారీగా రెవిన్యూ శాఖ అధికారులతో చీకటి వేళలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పనుల గ్రామాలలో డ్రోనాలతో సర్వే నిర్వహించి భూకబ్జా చేస్తున్నారని గిరిజన ఆదివాసులు గిరిజన సంఘం నాయకులు, ప్రజా సంఘాం నాయకులు, తన భూమి భూకబ్జాకు గురైన గిరిజన రైతులు కూటమి ప్రభుత్వంపై తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు, అలాగే ఆదివాసులకు ఉద్యోగ ఉపాధి రిజర్వేషన్ అటవీ కనిజ సంపద హక్కులు చట్టాలు పటిష్టంగా ఏ ప్రభుత్వమైనా అమలు చేస్తుందని ఎదురుచూసినప్పటికీ గిరిజన జాతికి నాశనం చేయాలని కుట్రలే ఎక్కువగా అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంత ప్రజా సంపద మనుగోడ ఉనికిని దోపిడీ చేయాలనే కుట్రపూరిత ప్రభుత్వాలే తప్ప కూటమి ప్రభుత్వము గిరిజనుల అభివృద్ధి అవసరం లేదు కానీ గిరిజనుల ఖనిజ సంపద దోపిడి చేయాలని మాత్రమే కోరిక ఉంది అని ఏజెన్సీ ప్రాంత గిరిజన కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, అనంతగిరి సిపిఎం జెడ్పిటిసి దిసరి గంగరాజు అరకు వ్యాలీ మాజీ జెడ్పిటిసి కిల్లో సురేంద్ర, పి బాలదేవ్, హుకుంపేట మండలం సిపిఎం వైస్ ఎంపీపీ కొండబాబు సర్పంచ్ కిల్లో మోస్య, మండల కార్యదర్శి నాగులు,జన్ని చట్టిబాబు,అరకు సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు రాంబాబు, సిపిఎం మండల కార్యదర్శి ఉమామహేశ్వరావు, సర్పంచ్ రూతు, మండల అధ్యక్షులు, మండల కార్యదర్శి లు అల్లూరి జిల్లా గిరిజన ఆదివాసిలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లోశ్రీస్వామిఅమ్మవారికిఊయలసేవ







**శ్రీశైలం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది. అని శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం శ్రీనివాసులు తెలిపారు..



# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఏజీఎం వెలిశెట్టి రమేష్



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకినాడ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఏజీఎం వెలిశెట్టి రమేష్ జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ ఏజీఎం రమేష్ తో మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రాల్లో నూతనంగా నియమితులైన త్రిసభ్య సభ్యుల కమిటీతో కలిసి సొసైటీల అభివృద్ధికి సహకరించి రైతులకు సకాలంలో రుణాలు అందించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, వెలిశెట్టి శ్రీను, వెలిశెట్టి బుజ్జి, జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో పాఠంశెట్టి అప్పలరాజు, పీలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 25-10-2025

## సునీత గెలుపు కోసం ఆర్ఎస్ ప్రవీణ్ తో కలిసి ప్రచారం చేసిన కల్లూరి....







**ఆలేరు అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ విజయమే లక్ష్యంగా 344, 345 వార్డుల ఇంచార్జి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగవంత గోపీనాథ్ ఆశయ సాధన కోసం సున్నితంగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన మద్యం దుకాణాల 4 దుకాణాల లైసెన్సదారుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ ముగింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో మొత్తం మద్యం దుకాణాలు49 కామారెడ్డి జిల్లా మొత్తం దరఖాస్తులు-1502 వచ్చినట్లు వచ్చినట్లు ఎక్సైజ్ సూపరిడెంట్ హనుమంతరావు శుక్రవారం తెలిపారు.

**స్టేషన్ ల వారీగా దరఖాస్తులు..**

కామారెడ్డి -15మద్యం దుకాణాలకు 467దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దోమకొండ ౦08 మద్యం దుకాణాలకు 317 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి ౦07 మద్యం దుకాణాలకు 236దరఖాస్తులు బాన్సువాడ ౦09మద్యం దుకాణాలకు 249దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. బిచుకుందా ౦10మద్యం దుకాణాలకు 233దరఖాస్తులు వచ్చాయి. 27న ఉదయం 11.00 గంటలకు రేణుకా దేవి కళ్యాణ మండపం , సిరిసిల్ల రోడ్, కామారెడ్డి . నందు జిల్లా కలెక్టర్ కామారెడ్డి గారిచే డ్రా పద్దతిలో లైసెన్సేదారుల ఎంపిక జరుగుతుంది. ఎంపిక చేసిన లైసెన్సుధారులు అదే రోజు 1/6 వ వంతు లైసెన్స్ ఫీజు ను రేణుకా దేవి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన బ్యాంకు కౌంటర్ లో కట్టలని సూచించారు. దరఖాస్తుధారులకు ముఖ్య గమనిక 27.10.2025 నాడు ఉదయం 9.30 గంటలకు తమ హాల్ టికెట్ తో రేణుకా దేవి కళ్యాణ మండపం చేరుకోవలెను. సెలఫోన్ లోపలికి అనుమతించబడదని అన్నారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం...




**హైదరాబాద్ అక్టోబర్ 24. (అఖండభూమి న్యూస్):** ఎస్ ఎల్ బి సి టన్నెల్లో గల్లంతేనా ఆరుగురు మృతదేహాలు వెలికితీయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ వాస్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతదేహాలు ఇంకా చిక్కుకునే ఉన్నాయి, బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేదని మండిపడింది. సదర్ కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో నాలుగు వారాలలో నివేదిక సమర్పించాలని ఆదేశించింది....

## బస్సు ప్రమాద సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి - చేసింది. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**శ్రీశైలం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్ కి చెందిన బస్సు నిన్న రాత్రి మూడు గంటల సమయంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద బైకు బస్సు ఢీకొనడంతో అగ్ని ప్రమాదానికి గురై ఈ ప్రమాద సంఘటనలో 20 మంది, మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రమాదం జరిగిన బాధితులకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు..

## బొర్రా పంచాయతీ తీర్మానంతో టోల్గేట్ తెరవాలి



**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ప్రధాన ప్రాముఖ్యత పేరు గచ్చిన ప్రముఖ పర్యటన కేంద్రమైన బొర్రా గృహాలలో వెళ్లే ముందు పంచాయతీ తీర్మానం లేకుండా మండల పరిషత్ ఆధ్వర్యంలో బొర్రా పంచాయతీ వద్ద గత వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు టోల్గేట్ నిర్మించి ఉన్నారు, అప్పట్లో గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు పీసా కమిటీ అధ్యక్షులు తీర్మానం లేకుండా టోల్గేట్ నిర్మించడం జరిగిందని, మండల పరిషత్ అధికారుల నుండి ఎటువంటి ఆదాయం పంచాయతీకి ఇవ్వకపోవడంతో శుక్రవారం నాడు బొర్రా పంచాయతీ సర్పంచ్ జర్నీ అప్పారావు, ఎంపీటీసీ, అరుణ, మాజీ సర్పంచ్ శెట్టి రజిశ్వరి, గ్రామ వార్డ్ మెంబర్ కె.సమారెడ్డి. సింహాద్రి, ద్వారుస్వామి,పిసా కమిటీ అధ్యక్షులు కార్యదర్శి లు గ్రామస్తులు కలిసి పంచాయతీకి నిధులు ఇవ్వలేని టోల్గేట్ ను తాళం వేసి మూసేశారు, అధికారులు చొరవ తీసుకొని పంచాయతీ తీర్మానం చేసి నిధులు కేటాయించే వరకు టోల్గేట్ తెరవమని తెలిపారు,

## గ్యాస్ ప్రమాదంలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ రావు

### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి %-% గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి





**వెల్దుర్తి, అక్టోబర్ 24 (అఖండ భూమి) :** వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో 15 రోజుల క్రితం జరిగిన గ్యాస్ ప్రమాదంలో గాయపడిన అనిల్‌ను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ రావు శుక్రవారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చైర్మన్ ఈశ్వర్ రావు మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం నుండి సాధ్యమైన అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి, బాలునికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.తరువాత కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ సిరితో ఫోన్ ద్వారా మాట్లాడి, బాలుడి చికిత్స పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదే సమయంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తిరుపాల్ బాబు, వెల్దుర్తి మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు వడ్డే మహేష్ బాబు, చక్రవర్తి రామకృష్ణ, పలుకూరు మద్దిలేటి, రవి, వెంకటేష్, మండల నాయకుడు వడ్డే అశోక్ కుమార్, కర్నూలు%-%నంద్యాల జిల్లాల వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో తడిసి ముద్దయిన వరి ధాన్యం పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు

**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బాబాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు ఒకేసారిగా కురిసిన వర్షానికి ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయిన సంగతి తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా జర్నల్ సెక్రెటరీ షేక్ మేరాజ్ వరి ధాన్యం తడిసిన చోటి ఎల్లి పరిశీలించి అకాల వర్షాలకు తడిసిన ధాన్యం వెంటనే కాంట పెట్టాలని ఐకెపి అధికారులకు మాట్లాడడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ మెహరాజ్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ రైతులకు న్యాయం చేస్తుందని పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తామని పార్టీ తరఫున వ్యవసాయ రైతులకు ధైర్యం ఇచ్చారు తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలాగా అధికారులతో మాట్లాడతామని తెలిపారు కురిసిన అకాల వర్షానికి కల్లాల్లో పోసిన ధాన్యం తడిసిపోయింది. ఒక్కసారి గా వచ్చిన



వర్షానికి రైతులు కల్లాల్లో తాటిపత్రాలు కప్పేలోపే వర్షం వచ్చి ధాన్యం తడిసిపోయింది అని రైతులు ఆవేదన చెందుతున్నారు.

మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయ్ అన్న సమాచారం తో రైతులు మారింత ఆందోళన చెందుతున్నారు అరుగలం పండించిన పంట చేతికి వచ్చాక ఇలా వర్షం పడడం తో నష్టం పోతున్నాం అని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం వెంటవెంటనే ధాన్యం కొనుగోళ్లు చేయాలని ఒకేవేల రైతుల ధాన్యం తడిస్తే వాటిని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ రైతులు డిమాండు చేస్తున్నారు. ఏందిరా క్రాంతి పథకం ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది కానీ కొనుగోలు మాత్రం జరుగుతలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాలు పెట్టిన చోట ధాన్యం పోసి ఆరబెట్టిన వడ్లు తడిసి ముద్దయిన వ్యవసాయ అధికారులు ఐకెపి అధికారులు వచ్చి పరిశీలించి తొందర్లో కాంట పెట్టాలని రైతులు కోరుతున్నారు వరి ధాన్యం తడిసినచోట పలు రైతులు ఉన్నారు

## డాక్టర్ ప్రవీణ్ న్యూరో ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




### ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు పట్టణ ప్రముఖులు



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఈ సమాజంలో అత్యంత పవిత్రమైనది వైద్య వృత్తి అని వైద్య వృత్తిని పరమావధిగా భావించి పేద ప్రజలకు చేతనైనంత సాయం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్డులో డాక్టర్ ప్రవీణ్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా ఘనంగా ప్రారంభించారు. న్యూరో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెడికల్ హాల్ ను సీనియర్ నేత కృష్ణారెడ్డి, డాక్టర్ ఛాంబర్ ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రోగుల విభాగాన్ని చెంది తిరుపతిరెడ్డి, ల్యాబ్ ను లయన్ శరత్ చంద్రబాబు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు ప్రముఖ వ్యాపారవేత్త బెజగం రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాలరావు, సీనియర్ జర్నలిస్ట్ కేపీ, రాఘవేందర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడారు. ఎంతో పవిత్రమైన వృత్తి వైద్యవృత్తి అని అన్నారు. దేవుడి తర్వాత అంతటి గొప్ప స్థానం వైద్యుడికి ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమాజంలో వైద్యవృత్తిని అడ్డంగా పెట్టుకుని కొంత మంది తప్పుడు పద్ధతుల్లో స్వార్థం కోసం పనిచేస్తున్నారని వారి వల్ల వైద్య వృద్ధికి కలంకం అంటుకుంటుందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా నిష్పక్షపాతంగా రోగులను తమ సొంత వారిగా భావించి నాణ్యమైన వైద్యం అందజేస్తే ఎంతో పేరు ప్రఖ్యాతలు వస్తాయని ఎమ్మెల్యే సూచించారు. కొన్ని ఆసుపత్రుల్లో రోగులను అనవసరమైన ఆందోళనలకు గురి చేస్తున్నారని లేని రోగాలను అంటగడుగు లేదా వారి రోగ బలహీనతను అసరాగా చేసుకుని వారిని ఒత్తిడికి గురి చేయడం తగదన్నారు. కొన్ని సంఘటనలు మీడియా ద్వారా తెలుసుకుందామని చాలా బాధాకరమని అలాంటి వాటికి ప్రతి ఒక్కరు స్వస్తి పలకాలన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపి వైద్యులకు ప్రాధాన్యత ఏర్పడుతుందని ముఖ్యమైన ఆస్పత్రుల వైఫల్యాలు వారికి మంచి పేరు తెచ్చిపెడుతున్నాయని అందుకే బాధ్యతగా మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రవీణ్, కాసం సంతోష్, గోవింద్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీఖాన్, వీర్లపల్లి అన్వర్, మహబూబ్, మంగ మధు, మురళీమోహన్ అప్పి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమంపై కార్మిక సంఘాల ఆందోళన...

### వెల్దుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ ఆక్రమణలపై తక్షణ చర్యలు కోరుతూ ఆందోళన



**వెల్దుర్తి, అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండల పరిధిలో ప్రభుత్వ భూములపై వెలుగులోకి వచ్చిన అక్రమ ఆక్రమణలపై సిపిఐ న్యూ డెమోక్రసీ ౦ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు రంగనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వేల్దుర్తి టౌన్ పరిధిలోని సర్వే న్వెంబర్లు 232, 230 మరియు ఇతర సర్వే నెంబర్లలో కాలువ-వాగులకు చెందిన ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లాయన్నారు. రంగనాయకులు చెప్పారు ౦ "గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా కాలువ భూములను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి, రాజకీయ నాయకుల అండదండలతో పాటు రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతో ఇవి కబ్జాకు గురయ్యాయి. కొంతమంది వ్యక్తులు ఆన్‌లైన్‌లో ఎక్కించి రిజిస్ట్రేషన్ చేయిస్తూ భూమి రికార్డులను మార్పిడి చేసినట్లు నివేదికలలో వచ్చింది." ఆక్రమణల వ్యవహారం గతంలో వీఆర్వోలుగా పనిచేసి రిటైర్డ్ అయిన అధికారుల ఉల్లాసంతోను ముడిపడిందని కూడా ఆయనలు ఆరోపించారు. వెంటనే విచారణ కోరుతూ వారు డిమాండ్ చేశారు ౦ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకోవడం, మంజూరు చేయకపోయిన వాటిపై గట్టిగా చర్యలు తీసుకోవడం, మిగతా సర్వే నెంబర్లపై కూడా రికార్డుల పునఃపరిశీలన జరపాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "రీ-సర్వే" కార్యక్రమాన్ని తక్షణమే పూర్తిచేసి న్యాయసమ్మతంగా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలని కోరారు. రంగనాయకులు ??? చెప్పారు ౦ "సూపర్ సిక్స్ హామీల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు, పట్టాలు ఇవ్వాలని వాగ్దానం చేసింది. వెల్దుర్తి మండలంలో అక్రమ ఆక్రమణల కారణంగా ఇళ్ల హ??న్లు విద్యమైపోవడం జరుగకూడదు. నిరుపేద కుటుంబాలకోసం ప్రభుత్వం తీసుకునే చర్యలను వెంటనే అమలు చేయాలి." అఖిల భారత కార్మిక సంఘాల (%×ఖీఖ%) మండల కార్యదర్శి చంటి, నాయకులు పరుషరాముడు, రమేష్, చరణ్, మద్దిలేటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యపై పూర్తి మద్దతు ప్రకటించారు. వారు వర్గీయంగా చెప్పినట్టు, స్థానిక రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న ఒరిజినల్ రికార్డులను సమీక్షించి తప్పుడు రికార్డులను పరిక్షించి అక్రమంగా కాచించిన రికార్డులను రద్దు చేయాలని కోరారు.

**అమలు చర్యలుగా వారు ముందుగా సూచించిన అంశాలు:** టౌన్ పరిధిలోని సర్వే నంబర్లు, కాలువ వాగు ప్రాంతాల పర్యవేక్షణకు ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటును కోరటం. వీఆర్వోలు, రిటైర్డ్ రెవెన్యూ సిబ్బంది పరంగా వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణ. అక్రమంగా రిజిస్టర్ చేసిన రికార్డులపై నోటరీ, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు తదితర వివరాల ఆధారంగా సాక్ష్యసహిత చర్యలు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలపై అధికారిక రీ-సర్వే పూర్తి చేసి వాటి ప్రభుత్వ స్వాధీనం ఖాయం చేయడం. ఇళ్ళేని పేద కుటుంబాలకు ప్రతిజ్ఞ ప్రతిపాదించిన విధంగా గ్రామ, పట్టణస్థాయిలో ఇళ్ల పట్టాలు, నివాస హక్కుల మంజూరీ. కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి ఈ అంశాలను త్వరగా తీసుకెళ్లడంతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు వారితో కలిసి సమస్య పరిష్కారం కోసం సమగ్ర సమావేశం అయ్యేలా చర్యలు చేపట్టాలని వర్గాలు డిమాండ్ చేశారు. ఉపయోగకరమైన ఫైల్‌లు, రికార్డులను తాము త్వరలో జిల్లా రెవెన్యూ అధికారులకు అందజేస్తామని కూడా వారు తెలిపారు.

## భారత్ కు భద్రతా మండలిలో చోటు అందని ద్రాక్షేనా?

(అక్టోబర్ 24 ఐరాస ఆవిర్భావ దినం సందర్భంగా రాసిన కవిత) ప్రపంచ వికాసానికి శాంతి సుస్థిరత ప్రగతియే లక్ష్యంగా ఏర్పడిన ఐరాస 8దశాబ్దాలు పూర్తిచేసుకుంది. అంతర్జాతీయ శాంతి సుస్థిరత పరిరక్షణ ఆర్థిక ప్రగతి సామాజిక అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుంది ప్రపంచ దేశాల మధ్య విభేదాలనుపరిష్కరించే తటస్థ వేదికగా నిలచి మానవాళికి కరోనా మహమ్మారిలాంటి ప్రకృతి విపత్తులు జరిగినపుడు ప్రజలను చైతన్య పరిచే ఐరాస ప్రపంచ శాంతి స్థాపన యజ్ఞంలో చేస్తున్న కృషి ప్రశంసనీయం 1990 నుండి ప్రపంచ వ్యాప్తంగా జరిగిన సంఘర్షణలను 40 శాతం మేరకే తగ్గించిందని (ఐఇపిఆర్) సర్వేలో తేలింది. రావణకాష్టంలా మండుతున్న ప్రధాన సంక్షోభావాలు పాలస్తీనా సమస్య కొరియా వియత్నాంయుద్ధ పరిష్కారంలో విఫలం బాంగ్లాదేశ్ రూవండాలో జరిగిన నరమేధాన్ని ఐ రా స నివారించలేదు అంతరిక్షంలో ఆయుధ పోటీ నివారణ డిజిటల్ పాలన వ్యవస్థపై ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్ రష్యా ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలకు మధ్యవర్తిత్వం చేయడంలో సఫలం కాకపోవడం వల్ల ఐరాస పేపర్ టైగర్ గా మారింది ప్రపంచ దేశాల మధ్య శాంతి భద్రతలకు భరోసా ఇవ్వడంలో ప్రేక్షక పాత్ర పోషిస్తుంది ఐరాస ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు అగ్రరాజ్యాల ఆధిపత్యమే అప్రతిహతంగా కొనసాగుతుంది ఐరాస ఆవిర్భావ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఐరాస కాలానుగుణంగావిస్తృతం కావాలని సంస్కరణలు రావాలని అనేక దేశాలకు సభ్యత్వం ఇవ్వాల్సిన అవసరం ఉందన్న వాఖ్య నేటికి ఆచరణకు నోచుకోలేదు సంస్కరణలకు దూరంగా ఉండి ఐరాస అలంకారప్రాయమైన ప్రేక్షక పాత్రగా గుర్తింపు పొందడం గమనార్హం ఐ రా సలో సభ్యదేశాల సంఖ్య 51 నుండి 193



దేశాలకు చేరింది భద్రతా మండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంది జనాభాలో 140 కోట్లు ఉండి ప్రపంచంలోనే 50

శాతం యువతను కలిగి ఉండి భారత్ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వేగంగా అభివృద్ధి చెందుతూ 2027బి 28నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించి 2047లో వికసిత భారత్ లక్ష్యంగా అడుగులువేస్తున్న భారత్ కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం అందని ద్రాక్షగానే మిగిలింది విస్తీర్ణంలో ఏడవ అతిపెద్ద దేశంగా అణ్వస్త్రాలు కలిగిన తొమ్మిది దేశాల్లో భారత్ ఒకటిగా ఉండి 1947 నుండి నేటి వరకు ఏదేశం పైన దురాక్రమణ జరుపని భారత్ అమెరికా రష్యా తర్వాత వైమానిక సామర్థ్యంలో మూడవ స్థానం కలిగిన భారత్ 1947 నుంచి నేటి వరకు ఏ దేశం పైన దురాక్రమణ జరపకుండాప్రపంచ మానవాళిలో శాంతి స్థాపనకు భారత్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం ప్రపంచ దేశాలలో ఆరోగ్యం పర్యావరణం బాలల సంక్షేమం కోసం ఐరాసాకు నిధులను ఇస్తూ సహకరిస్తు ప్రపంచ శాంతికి ప్రగతికి కృషి చేస్తున్న భారత్ కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడం ద్వారానే ప్రపంచ శాంతి కి మార్గం సుగమనమవుతుంది ఐరాస అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది పేదరికం నిరుద్యోగం అనారోగ్య సమస్యలు మానవ హక్కుల ఉల్లంఘన హింస వ్యవస్థీకృత నేరాలు ఉగ్రవాదం ఆయుధ సంపత్తి విస్తరణ అమెరికా చైనా మధ్య ప్రచ్ఛన్న యుద్ధం అగ్రరాజ్యాల ఆధిపత్య ధోరణి అరికట్టాలి అన్ని దేశాలకు సమాన గౌరవాన్ని ఇవ్వాలి విశ్వ మానవాళికి సుఖ సంతోషాలు పంచగలగడమే పెద్దరికం అని అగ్రరాజ్యాలు గుర్తించాలి. విశ్వ శాంతికి సుస్తిరావృద్ధికి విశ్వ మానవ శ్రేయస్సుకుఐరాస ద్విగుణీకృతమైనసేవలందిస్తుందని ఆశిద్దాం నేదునూరి కనకయ్య

అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం

కరీంనగర్9440245771

## అయ్యప్ప భక్తులకు అన్నదానము కొరకు విరాళం



**తుగ్గలి అక్టోబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండలం పరిధిలోనే రాంపల్లి గ్రామానికి చెందిన వై. లక్ష్మీకాంత్ రెడ్డి, వై .స్వాతి దంపతులు అయ్యప్ప స్వామి భక్తుల కు అన్నదానం కొరకు శుక్రవారం రాత్రి రూ 5,116 లు విరాళం అందజేశారు. కర్నూల్ పట్టణంలోనే ఏ క్యాంపు నందు ఉండే పెద్ద అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల భక్తుల కు అన్నదానం కోసం యాపమాను లక్ష్మీకాంత్ రెడ్డి, యాపమాను స్వాతి దంపతులు రూ 5116 లు ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తాము అయ్యప్ప భక్తులకు అన్నదానం కోసం రూ 5,116 లు విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప స్వామి భక్తులు కలిసి లక్ష్మి కాంత్ రెడ్డి, స్వాతి దంపతులను శాలువా పూలమాలతో సత్కరించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559